Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 2 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రతీకార సుంకాల అమలుకు సిద్ధం

ఏప్రిల్ 2 లిబరేషన్ డే అన్న ట్రంప్

చాలా దిగుమతులపై 20 శాతం పన్ను!

సుంకాలు ఎత్తేసిన ఇజ్రాయెల్

ఆ దేశాలను 'డర్టీ 15' అన్న ట్రెజరీ సెక్రటరీ



**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల అమలుకు సర్వం సిద్ధం అయింది. భారత్, జపాన్‌లు అమెరికా మీద అధిక మొ త్తంలో సుంకాలు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఏప్రిల్ 2 సాయంత్రం 4 గంటల (అమెరికా కాలమానం ప్రకా రం) నుంచి కొత్త సుంకాలు అమలు కానున్నాయి. ఏప్రిల్ 2ను 'లిబరేషన్ డే'గా ట్రంప్ అభివర్ణించారు. అగ్రరాజ్యం దిగుమతి చేసుకునే చాలా రకాల వస్తువుల మీద 20 శాతం పన్ను విధించాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తున్నట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొంది. ఈ సుంకాల విధింపు ద్వారా అమెరికాకు ఏటా 600 700 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నట్టు తెలుస్తోంది. ఈ పన్నుల ద్వారా వచ్చిన సొమ్మును ప్రజలకే తిరిగి ఇవ్వాలని ట్రంప్ టీమ్ భావిస్తున్నట్టు సమాచారం.



# దిగిరా.. లేదంటే దిగిపో మోదీజీ ఇది ధర్మయుద్ధం

బీసీ తీర్మానాలను పార్లమెంట్‌లో ఆమోదిస్తే 10లక్షల మందితో సభ..

ప్రధాని మోదీకి ఘన సన్మానం.. ఎర్ర కోటపై జెండా ఎగురవేస్తాం..

రిజర్వేషన్లు సాధించుకుంటాం.. జనగణనలో కులగణనతో రిజర్వేషన్ల పెంపు..

కమండల్ ప్రతినిధి ప్రధాని మోదీ.. ఢిల్లీలో బీసీ గర్జనసభలో రేవంత్ రెడ్డి

> చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా ట్రిపుల్ తలాక్, 370 రద్దు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశ ప్రజలపై రుద్దారు. తెలంగాణలోని అన్ని పార్టీలు సమర్థించిన బీసీల తీర్మానాలకు ఎందుకు ఆమోదించరు? పార్టీలన్నీ ఏకమై మద్దతు ప్రకటించినప్పుడు మీరెందుకు స్పందించరు? కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీల కోసం ప్రాణం ఇస్తామంటున్నారు.. రిజర్వేషన్లు పెంచితే చాలు. - సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 2:** రిజర్వేషన్లు పెంచాలనే బలహీన వర్గాల కోరిక అసంబద్ధమైన కోరిక కాదని.. ధర్మబద్ధమైన కోరిక అని, ఆ కోరిక నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం ముందుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. అలా రాకుంటే ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి తామే రిజర్వేషన్లను సాధించుకుంటామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ రిజర్వేషన్లు ఆమోదించకపోతే గద్దె దిగాలి.. లేకుంటే గల్లీలో ఆ పార్టీ గద్దెలను కూల్చాల్సిందేనని ముఖ్యమంత్రి అన్నారు. బీసీలకు రిజర్వే షన్లు అందించే విషయంలో ప్రధాని మోదీ దిగిరావాలని లేకుంటే.. దిగిపోవాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో బీసీ లు చేస్తున్నది ధర్మయుద్ధమని చెప్పారు. విద్యా, ఉద్యోగాలతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను తొమ్మి దో షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బుధ వారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన బీసీల పోరుగర్జన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మండు టెండల్లో, గడ్డ కట్టే చలిలో దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర స్ఫూర్తి.. ఆ సమయంలో ఆయన ఇచ్చిన హామీ మేరకే తాము బలహీన వర్గాలకు రిజర్వేషన్లను పెంచుతూ తీర్మానం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా.. స్థాని క సంస్థల్లో ఇప్పుడున్న రిజర్వేషన్లు కొనసాగాలన్నా జనగణనలో కులగణన జరగాల్సిందేనని సీఎం అన్నారు. ఎప్పుడు అధికారంలోకి వచ్చినా జనగణనలో కుల గణన చేపడతామని కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో 2023, డిసెంబర్ 7న తాము - 2వ పేజీలో

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

వాడీవేడి చర్చ అనంతరం సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే తదితర విపక్షాలు

బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన వైఎస్సార్‌సీపీ ప్రతిని చించేసిన ఒవైసీ..

నేడు రాజ్యసభ ముందుకు బిల్లు

| అనుకూలం | వ్యతిరేకం |
|---|---|
| 288 | 232 |



**మోదీ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను లోక్‌సభ బుధవారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 288, వ్యతిరేకంగా 232 ఓట్లు పడ్డాయి. అంతకుముందు బిల్లుపై 12 గంటల పాటు సుదీర్ఘంగా చర్చ జరిగింది. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్ష ఇండియా కూటమి ఆరోపించగా పారదర్శకత కోసమేనని ప్రభుత్వం సమర్థించుకుంది.**

**న్యూఢిల్లీ:** మోదీ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను లోక్‌సభ బుధవారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 ఓట్లు పడ్డాయి. అంతకుముందు మధ్యాహ్నం 12 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా వాడీవేడీగా చర్చ కొనసాగింది. ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీయడానికి మోదీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు మండిపడ్డాయి. బిల్లును అంగీకరించబోనంటూ హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సభలోనే బిల్లు ప్రతిని చించేశారు. అధికార ఎన్డీయే కూటమి ఎంపీలు బిల్లును సమర్థించారు. విపక్షాలవి ఓటు బ్యాంకు రాజకీయాలని ధ్వజమెత్తారు. వక్ఫ్ సవరణ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. ఎగువ సభలో చర్చకు 8 గంటల సమయం కేటాయించారు. అనంతరం బిల్లుపై ఓటింగ్ జరగనుంది. రాజ్యసభలోనూ అధికార ఎన్డీయేకు తగిన మెజార్టీ ఉండడంతో బిల్లు సులువుగా ఆమోదం పొందడం ఖాయంగా కనిపిస్తోంది.

### యూపీఏ పాపమే: రిజిజు

వక్ఫ్ (సవరణ) బిల్లు-2025ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దానిపై సుదీర్ఘ చర్చ జరిగింది. బిల్లుకు అనుకూలంగా బీజేపీ సారథ్యంలోని అధికార ఎన్డీఏ, వ్యతిరేకంగా కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటముల మధ్య సంవాదం సభను వేడెక్కించింది. ముస్లింల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని ఎన్డీఏ పక్షాలు పేర్కొనగా, బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమంటూ విపక్షాలు తీవ్రంగా ఆక్షేపించాయి. వక్ఫ్ బిల్లు పేరును ఉమ్మీద్ (యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫీషియన్సీ అండ్ డెవలప్‌మెంట్%–%యూఎంఈఈడీ)గా మారుస్తున్నట్టు రిజిజు ప్రకటించారు. అనంతరం చర్చను ప్రారంభించారు. వక్ఫ్ బిల్లుకు తాము ప్రతిపాదిస్తున్న సవరణలే లేకపోతే పార్లమెంటు భూమిని కూడా వక్ఫ్ ఆస్తే అంటారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తుల్లో భాగమేనని ఆలిండియా ముస్లిం డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ గతంలో వ్యాఖ్యలు చేశారు. వాటినుద్దేశించే మంత్రి ఇలా మాట్లాడినట్టు చెబుతున్నారు. ఈ బిల్లు కేవలం వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయమే తప్ప ముస్లింల మత విశ్వాసాల్లో ఎలాంటి జోక్యమూ చేసుకోబోదని ఆయన స్పష్టం చేశారు. "వక్ఫ్ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ సంఘం వేసి అత్యంత సుదీర్ఘంగా చర్చలు, సంప్రదింపులు జరిపాం. జేపీసీ సూచించిన పలు సవరణలకు అంగీకరించాం. అయినా విపక్షాలు అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించజూస్తున్నాయి. వక్ఫ్ చట్టానికి యూపీఏ హయాంలో చేసిన మార్పుల వల్ల దానికి విపరీతమైన అధికారాలు దఖలు పడ్డాయి. వక్ఫ్ చట్టాన్ని ఇతర చట్టాలకు అతీతంగా మార్చేశాయి. అందుకే ఈ సవరణలు తప్పనిసరయ్యాయి" అని రిజిజు అన్నారు. ఏ మత సంస్థల వ్యవహారాల్లోనూ తమ ప్రభుత్వం వేలుపెట్టబోవడం లేదని చెప్పారు. "ప్రపంచంలోకెల్లా అత్యధిక సంఖ్యలో వక్ఫ్ ఆస్తులున్నది భారత్‌లోనే. వాటిని పేద ముస్లింల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. అలా జరిగేలా చూడటమే బిల్లు లక్ష్యం. దీనికి మద్దతిస్తున్నదెవరో, వ్యతిరేకిస్తున్నదెవరో దేశం ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది" అని చెప్పారు. కాంగ్రెస్ తరపున గౌరవ్ గొగొయ్ మాట్లాడుతూ రిజిజు వాదనను తీవ్రంగా ఖండించారు. బిల్లును రాజ్యాంగ మౌలిక స్వరూపంపైనే దాడిగా అభివర్ణించారు. రిజుజు చర్చకు బదులిచ్చారు. మైనారిటీలకు భారత్‌ను మించిన సురక్షితమైన దేశం ప్రపంచంలోనే లేదన్నారు. అత్యల్ప సంఖ్యాకులైన పార్సీలు కూడా సగర్వంగా నివసిస్తున్నట్టు చెప్పారు.

### అంతా అంగీకరించాల్సిందే: అమిత్ షా

వక్ఫ్ బిల్లు విషయమై దేశంలో అయోమయం సృష్టించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర హోం మంత్రి - మిగతా 2వ పేజీలో



# కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

నాలుగేళ్లు చర్యలు తీసుకోకపోయినా అంతేనా?.. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా?.. విజ్ఞప్తి చేయడమో.. ఆదేశించడమో చేయలేమా?

ప్రశ్నించిన ధర్మాసనం

విచారణ నేటికి వాయిదా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నాలుగేళ్లు చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా - 2వ పేజీలో



# ప్రజల్లో మనోధైర్యం నింపాలి

ఒక్కో నియోజకవర్గం నుంచి లక్షకు తగ్గొద్దు!

బీఆర్ఎస్ సభ కోసం ఆతృతగా జనం ఎదురుచూస్తున్నారు

పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలపై నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ నేతలతో భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 2:** ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు, మహాసభపై గులాబీ బాస్ కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. దీనికి సంబంధించి కొన్ని రోజుల నుంచి ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా నాయకులతో కేసీఆరే స్వయంగా సమావేశాలు నిర్వహిస్తూవస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లా నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహాసభ ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలి వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని బీఆర్ఎస్ ముఖ్యనేతలకు కేసీఆర్ ఆదేశించారు. మహాసభతో ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలన్నారు. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం తెలంగాణ ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారని, ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలివస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని నేతలను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు జరుపుకోవాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈనెల 1న ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. - 2వ పేజీలో

# పనులు ఆపండి

నేటి వరకు కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టు ఆదేశం

విచారణ నేటికి వాయిదా

సుప్రీం మార్గదర్శకాలను పాటించడం లేదు: పిటిషనర్ల తరఫు న్యాయవాది

400ఎకరాలను ఎక్కడా అటవీభూమి అని పేర్కొనలేదు: ఏజీ




**హైదరాబాద్, ఏప్రిల్ 2:** నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల్లో గురువారం (ఏప్రిల్ 3)వరకు పనులు ఆపాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కంచ గచ్చి బౌలి భూములపై వట ఫౌండేషన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై బుధవారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు ఒక్కరోజు పనులు ఆపాలని, తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. అటవీభూములు కాదు.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ (అడ్వొకేట్ జనరల్) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ..'2004లో ఈ భూములను - మిగతా 2వ పేజీలో

# దిగిరా.. లేదంటే దిగిపో మోదీజీ
# ఇది ధర్మయుద్ధం

(మొదటి పేజీ తరువాయి)
అధికారం చేపట్టిన వంద రోజులు తిరగకముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మా నం చేశామని, ఏడాది తిరగకముందే కుల గణన పూర్తిచేసి 2024 ఫిబ్రవరి 4న ఆ వివరాలను శాసనసభలో పెట్టామని గుర్తు చేశారు. అందుకే ఫిబ్రవరి 4న సోషల్ జస్టిస్ డేగా ప్రకటించామన్నారు. కొలువుల కోసమే తెలంగాణ ఉద్యమం సాగిం దని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేయమని గల్లీ నుంచి ఢిల్లీ వరకు యువత పోరాడితే, నాటి దుర్మార్గ పాలకుడు ఏ మాత్రం పట్టించుకోలేదని సీఎం విమర్శించారు.

### బీసీల రిజర్వేషన్ల పెంపునకు బీజేపీ వ్యతిరేకం..

బలహీనవర్గాల రిజర్వేషన్ల పెంపునకు బీజేపీ నేతలు విధానపరంగా వ్యతిరేకులని ముఖ్యమంత్రి తెలిపారు. మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల్ కమిషన్‌ను నియమిస్తే.. వీపీ సింగ్ మండల్ కమిషన్ దుమ్ము దులిపి ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌పై బీజేపీ కుట్ర చేసి కమండల్ యాత్ర మొదలుపెట్టిందని, ఆ కమండల్ యాత్ర ప్రతినిధే నరేంద్ర మోదీ అని ముఖ్యమంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ దళిత, ఆదివాసీ వర్గాలకు చెందినవారు కాకపోయినా ఆ వర్గాలకు అమ్మలా వ్యవహరించి.. రిజర్వేషన్లు, ఇళ్లు, భూస్వాముల దగ్గర ఉన్న వేల ఎకరాలు గుంజుకొని ఆ వర్గాలకు అందజేసిందని రేవంత్ రెడ్డి కొనియాడారు. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు ఉండాల్సిందేనని, అందుకే తాము తెలంగాణలో కులగణన చేపట్టి బీసీల లెక్క తేల్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కులగణన చేపట్టి రిజర్వేషన్ల పెంపు తీర్మానాలు చేసి దేశానికే తెలంగాణ ఓ దిక్సూచిగా నిలిచిందని సీఎం అన్నారు. తెలంగాణలో తాము రిజర్వేషన్లు పెంచితే కేంద్ర ప్రభుత్వానికి, మోదీకి వచ్చిన ఇబ్బంది ఏమిటని సీఎం ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ కులగణన చేపట్టలేదని సీఎం విమర్శించారు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచుకుంటామని మేం కోరితే ఎందుకు ఒప్పుకోవడం లేదో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.

**హస్తినకు వచ్చాం.. ఇక రాం...:** కురుక్షేత్ర సంగ్రామానికి ముందు అయిదు ఊళ్ల కోసం కృష్ణుడు రాయబారానికి వచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయిననూ పోయిరావలె హస్తినకు అనే రీతిలోనే తాము హస్తినకు వచ్చామని.. తెలంగాణలో ఆమోదించిన తీర్మానాలను పార్లమెంట్‌లో ఆమోదిస్తే 10 లక్షల మందితో సభ పెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సన్మానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా గుండె చప్పుడు పంచుకోవాలని, మా అభిప్రాయాలు వినాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన విజ్ఞప్తి చేశారు. మాపై ఆధిపత్యం చలాయించాలనుకున్న నిజాంలకు, గడీల దొరలకు ఏమైందో తెలుసుకోవాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. బుక్కెడు బువ్వ పెట్టినా, మంచినీళ్లు ఇచ్చినా మర్చిపోని బలహీన వర్గాలను మీరెందుకు పట్టించుకోరని ప్రధానిని ప్రశ్నించారు. చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా ట్రిపుల్ తలాక్, 370 రద్దు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశ ప్రజలపై రుద్దారని సీఎం విమర్శించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు సమర్థించిన తీర్మానాలకు ఎందుకు అనుకూలంగా ఉండరని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ల పెంపుపై జంతర్‌మంతర్‌లో పార్టీలు ఏకమై మద్దతు ప్రకటించినప్పుడు మీరెందుకు స్పందించరని బీజేపీ నేతలను సీఎం ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీసీల కోసం ప్రాణం ఇస్తామంటున్నారని, ఆయన ప్రాణం తమకు వద్దు.. వందేళ్లు ఆయన జీవించాలని.. రిజర్వేషన్లు పెంచితే చాలునని సీఎం తెలిపారు. మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, పదవులకు రిజర్వేషన్లు అడిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు స్పందించరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్ల పెంపు అనే ధర్మమైన డిమాండ్ కోసం తాము హస్తినకు వచ్చామని.. ఇకపై ఢిల్లీకి రామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఒకనాడు ధర్మయుద్ధ సభ పెట్టాలని మందకృష్ణ మాదిగకు సూచించానని.. అలా చేసి ఆయన విజయం సాధించారని.. పరేడ్ గ్రౌండ్‌లో బీసీలు ధర్మయుద్ధ సభ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు ప్రసంగించారు. ఈ ధర్నాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హన్మంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సినీనటుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లుకు ఆమోదం



(మొదటి పేజీ తరువాయి)
అమిత్ షా ఆరోపించారు. ముస్లింలను భయపెట్టడం ద్వారా వారిని ఓటుబ్యాంకుగా మార్చుకున్నాయంటూ దుయ్యబట్టారు. ఈ బిల్లు ముస్లింల మత సంబంధిత అంశాల్లో వేలు పెడుతుందన్న ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. "ఈ సవరణలను మైనారిటీలు ఒప్పుకోరని కొందరంటున్నారు. భారత ప్రభుత్వం, పార్లమెంటు చేస్తున్న చట్టమిది. దీన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించి తీరాల్సిందే" అని కుండబద్దలు కొట్టారు. "2014 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాటి కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ సర్కారు వక్ఫ్ చట్టానికి హడావుడిగా రాత్రికి రాత్రి అడ్డగోలు సవరణలు చేసింది. తద్వారా దాన్ని చట్టాలకు అతీతంగా మార్చింది. కాంగ్రెస్ పార్టీ ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాలకు ఇది పరాకాష్ట. లేదంటే ఈ సవరణ బిల్లు అవసరముండేదే కాదు" అని అమిత్ షా అన్నారు. "యూపీఏ నిర్ణయం వల్ల ఢిల్లీలోని ల్యూటెన్స్ జోన్‌లో ఏకంగా 123 ఆస్తులు కేవలం 25 రోజుల వ్యవధిలో వక్ఫ్ ఆస్తులుగా మారిపోయాయి. ఇలాంటి దారుణమైన అవకతవకలను సరిదిద్దడం, వక్ఫ్ భూములు, ఆస్తుల నిర్వహణ పూర్తిగా ప్రజాస్వామికంగా, పారదర్శకంగా జరిగేలా చూడటమే తాజా బిల్లు ఉద్దేశం. అంతేతప్ప ఓటుబ్యాంకు కోసం చట్టాలు చేయడం మోదీ సర్కారుకు అలవాటు లేదు" ని స్పష్టం చేశారు. పౌరుల వ్యక్తిగత, ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ఎట్టి పరిస్థితుల్లోనూ పరిరక్షించి తీరతామని చెప్పారు. "కేవలం వక్ఫ్ ఆస్తి అని ప్రకటించినంత మాత్రాన ఎవరి భూమీ వక్ఫ్ భూమిగా మారకుండా తగిన రక్షణలను ఈ బిల్లు కల్పిస్తుంది" అని వివరించారు. అనంతరం బీజేపీతో పాటు విపక్షాల నుంచి పలువురు సభ్యులు బిల్లుపై అర్ధరాత్రి దాకా సుదీర్ఘంగా మాట్లాడారు. అనంతరం ఓటింగ్ ద్వారా బిల్లు ఆమోదం పొందింది. తర్వాత దానికి విపక్షాలు పలు సవరణలు ప్రతిపాదించగా అవన్నీ ఒక్కొక్కటిగా వీగిపోయాయి.

### చర్చకు రాహుల్ గైర్హాజరు
#### సోదరి, వయనాడ్ ఎంపీ ప్రియాంక కూడా

కీలకమైన వక్ఫ్ (సవరణ) బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చకు, ఓటింగ్‌కు విపక్ష నేత రాహుల్‌గాంధీ గైర్హాజరయ్యారు. ఆయన సోదరి, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ కూడా బుధవారం సభకు హాజరు కాలేదు. బిల్లుపై అనుసరించాల్సిన వ్యూహంపై ఉదయం సభలో ఆయన పార్టీ ఎంపీలతో చర్చించారు. దాంతో బిల్లుపై కాంగ్రెస్ తరఫున చర్చకు రాహులే సారథ్యం వహిస్తారని భావించారు. కానీ చర్చలో పాల్గొనరాదని రాహుల్ నిర్ణయించుకున్నారు. పార్లమెంటు ప్రాంగణం నుంచి నిష్క్రమించారు. ప్రియాంక కూడా చర్చలో పాల్గొనకపోవడం విశేషం. కాంగ్రెస్‌కు కేటాయించిన గంటా 40 నిమిషాల సమయంలో గౌరవ్ గొగొయ్ తదితర పార్టీలే ఎంపీలే మాట్లాడారు.

### బీజేపీ నయా మత రాజకీయం
#### లౌకిక ఇమేజ్ కు పెద్ద దెబ్బ: అఖిలేశ్

వక్ఫ్ బిల్లు ప్రపంచ దేశాలకు తప్పుడు సంకేతాలు పంపుతుందని, భారత లౌకిక ఇమేజ్ కు పెద్ద దెబ్బ అని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. బీజేపీ నయా మత రాజకీయం అని ధ్వజమెత్తారు. లోక్ సభ ఎన్నికల్లో ఎదురుదెబ్బల నేపథ్యంలో.. ఓట్ల పోలరైజేషన్ కు, తమకు దూరమైన కొన్ని వర్గాలను దగ్గర చేసుకునేందుకు కాషాయ పార్టీ ఈ ఎత్తుగడ వేసిందన్నారు. అధికార కూటమిలోకి కొన్ని పార్టీలు వక్ఫ్ బిల్లుకు మద్దతిస్తున్నప్పటికీ వాటికీ మనస్ఫూర్తిగా ఇష్టం లేదని తెలిపారు.

## ప్రజల్లో మనోధైర్యం నింపాలి

(మొదటి పేజీ తరువాయి)
బుధవారం జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవ ర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా?

(మొదటి పేజీ తరువాయి)
వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానిం చారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రె స్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం మరోసారి విచారణ ప్రారంభమైంది. ఈ పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మసీహ్ ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా స్పీకర్ తగిన చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గత వారం వాదనలు ముగిశాయి. ఈ కేసులో బీఆర్ఎస్ తరఫున ఆర్యమా సుందరం వాదనలు వినిపించిన సంగతి తెలిసిందే. తెలంగాణ స్పీకర్ తరఫున తాజా గా ముకుల్ రోహత్గీ తన వాదనలు వినిపించారు. "స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశే షాధికారాలను కోర్టులు హరించలేవు. ఒకసారి స్పీకర్ నిర్ణయం తీసుకున్నాకే జ్యూడీషి యల్ సమీక్షకు అవకాశముంటుంది. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా? వద్దా? అనేది స్పీకర్ నిర్ణయమే. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదు"అని వాదించారు. జస్టిస్ బీఆర్ గవాయ్ స్పంది స్తూ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? ఆయనకు విజ్ఞ ప్తి చేయడమో..ఆదేశించడమే చేయలేమా? అని ప్రశ్నించారు. అనంతరం రోహత్గీ స్పం దిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారని, ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేశారని.. కనీసం ఆలోచిం చే అవకాశం లేకుండా పిటిషన్లు వేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. రోహత్గీ వాదనల్లో జస్టిస్ గవాయ్ జోక్యం చేసుకుంటూ.. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని, నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకో కపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని ప్రశ్నించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రో హత్గీ చెప్పారు. 2024 మార్చి 18న పిటిషన ర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని, 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నో టీసులు జారీచేశారన్నారు. స్పీకర్ తన విధు లు నిర్వర్తిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

## పనులు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)
ఐఎంజీ అకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఆ భూములను వాడుకోపోవడంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా పేర్కొనలేదు. దీని పక్కనే ఉన్న హెచ్‌సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్‌లున్నాయి.. అలాగే నగరంలో పలు ప్రాంతాల్లో వివిధ జీవరాశులు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల ప్రకారం ఆ భూములను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే హైదరాబాద్‌లో ఎక్కడా నిర్మాణాలు చేపట్టవద్దు'అని పేర్కొన్నారు. వాదనలు కొనసాగిస్తూ.. కంచ గచ్చిబౌలి భూములను ప్రభుత్వం ఎక్కడా కూడా అటవీ భూములుగా నోటిఫై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు వాడుకునేందుకు కేటాయించిన స్థలమేనని, అటవీ భూమి కాదన్నారు. ఏజీ చెప్పిన వాదనకు హై కోర్టు స్పందిస్తూ.. ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించింది.

# విద్యార్థులపై లాఠీచార్జి!



### తాళ్లతో అడ్డుకొని మరీ దాడి
### హెచ్‌సీయూలో తీవ్ర ఉద్రిక్తత
### వర్సిటీ భూముల రక్షణకు విద్యార్థుల పోరుబాట
### లాఠీచార్జి జరగలేదు: డీసీపీ వినీత్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 2:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) వద్ద బుధవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి విక్రయానికి సంబంధించి ఆందోళనలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝులిపించారు. ఓవైపు విద్యార్థులు, లెక్చరర్లు, మరో వైపు ఆయా పార్టీల నేతలు హెచ్‌సీయూ వద్ద బుధవారం ఆందోళనలు కొనసాగించారు. విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి విడతలవారీగా హెచ్‌సీయూ మెయిన్‌గేట్ వద్ద నిరసనలు తెలుపుతున్న క్రమంలోనే స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసులు ఒక్కసారిగా విద్యార్థులపై లాఠీచార్జి చేశారు. విద్యార్థులు తప్పించుకోకుండా అడ్డుకొని మరీ వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. విద్యార్థులపై పోలీసుల దాడిని పలు విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తున్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు తెలుపుతున్నారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు, విద్యార్థులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తప్పుచేశామంటూ విద్యార్థులు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులకు చెప్పి మరి కాంగ్రెస్‌కు ఓటేయించామని, ఇప్పుడు అనుభవిస్తున్నామంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

#### లాఠీచార్జి జరగలేదు: డీసీపీ వినీత్, మాదాపూర్

హెచ్‌సీయూ వద్ద విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో అక్కడి పరిస్థితులను మాదాపూర్ డీసీపీ వినీ త్‌కుమార్ బుధవారం పరీక్షించారు. పోలీసుల మో హరింపు, చెక్ పాయింట్ల ఏర్పాటు, బయట నుంచి ఎవరూ హెచ్‌యూసీ వద్దకు రాకుండా బందోబస్తు తదితర అంశాలపై హెచ్‌సీయూ వద్ద ఉన్న పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీ య ఘటనలు జరగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. వర్సిటీ వద్ద ఎలాంటి లాఠీచార్జి జరగలేదని, విద్యార్థులు మూకుమ్మడిగా బయటకు వస్తుంటే అడ్డుకున్నామని, వారిపై ఎలాంటి లాఠీచార్జి చేయలేదన్నారు. విద్యార్థులను చెదరగొట్టడానికి రూఫ్‌పై మాత్రమే కొట్టారని, అది లాఠీచార్జిగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో సీఎం
#### ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని, అందు కే భూములు అమ్ముతున్నారని బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామ నడంలో వాస్తవం లేదని, మై హోమ్ విహంగ ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్టయితే సీఎం బుల్డోజర్లు పంపించాల న్నారు. కానీ మై హోమ్ రామేశ్వరరావు బీజేపీ మనిషి కాబట్టి సీఎం రేవంత్ ఆ ధైర్యం చేయలేరని కీలకవ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆమె నేషనల్ మీడియాతో మాట్లాడు తూ.. పేదలు, మూగజీవులపైనే బుల్డోజర్లు ప్రయోగిస్తారని, పెద్దవాళ్లను ముట్టుకోరని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆమె పేర్కొన్నారు.

### సిటీని నాశనం చేస్తున్నారెందుకు!: కేటీఆర్



ఐటీ పార్కులు, ఇతర ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వానికి ఫ్యూచర్ సిటీలో 14,000 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, ప్రస్తుత నగరా న్ని ఎందుకు నాశనం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూములపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై కేటీఆర్ బుధవారం ఎక్స్ వేదికగా స్పందించారు. భూ వివాదం మెడకు చుట్టుకోవడంతోనే కాంగ్రెస్ సర్కార్ ఏప్రిల్ 1న ప్రజలను ఫూల్స్‌ను చేయడానికి ప్రయత్నించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లేందుకు మంత్రుల బృందం తీవ్రంగా ప్రయత్నించిందని, ఆ 400 ఎకరాలపై హైకోర్టు తీర్పును తామే సాధించినట్టు డబ్బా కొట్టిందన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఈ కేసును పట్టించుకోలేదని మంత్రులు దుష్ప్రచారం చేశారని, ఏమాత్రం ఆలోచించే వారికైనా ఈ వాదనలో పసలేదని ఇట్టే తెలిసిపోతుందని ఆయన మండిపడ్డారు. ఓ మంత్రి తన బాస్ (రేవంత్) చెల్లింపు కోటా సీఎం అని అంటున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడియోను కేటీఆర్ పోస్ట్ చేశారు.

### ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీ

ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని రేవంత్‌రెడ్డి సోకాల్డ్ ప్రజాపాలన తలపిస్తోందని మాజీమంత్రి హరీశ్‌రావు విమ ర్శించారు. హెచ్‌సీయూ వర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నా యి. బుధవారం ఉదయం వర్సిటీ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులు, వారికి మద్దతుగా నిలిచిన ప్రొఫెసర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. పచ్చని అడ విని నాశనం చేయొద్దని శాంతియుతంగా నిరసన కు దిగిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడం సరికాదన్నారు.

# భూములమ్మకుండా ప్రభుత్వాన్ని నడపలేరా?

### ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఏప్రిల్ 2:** భూములు అమ్మకుండా ప్రభుత్వానికి ఒక్కరోజూ కూడా నడపలేరా అని ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హెచ్‌సీయూ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ ఎదుట తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. 1969 నాటి అనేకమంది విద్యార్థుల పోరాటం వల్ల 6 పాయింట్ ఫార్ములాలో భాగంగా హెచ్‌సీయూ ఏర్పాటైందన్నారు. విశ్వవిద్యాలయం కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని ఈటల తెలిపారు. వర్సిటీకి సంబంధించిన 400 ఎకరా ల భూమిని రూ.40 వేల కోట్లకు అమ్మి సర్కారు నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగట్టిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు కట్టడానికి కనీసం స్మశాన వాటికలకు కూడా హైదరాబాద్‌లో స్థలం దొరకడం లేదన్నారు.

#### భూములమ్మేందుకే మిమ్మల్ని గెలిపించారా?: డీకే అరుణ

ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాగా, ప్రభుత్వ భూముల అమ్ముతున్నారని.. ఇది సీఎం రేవంత్ రెడ్డి సిగ్గు పడాల్సిన విషయమని ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో ఆమె మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేటలో ప్రభుత్వ భూములు అమ్ముతుంటే వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నాడన్నారు. ఉన్నత విద్య, విద్యార్థుల భవిష్యత్తు అని గొప్పగొప్ప మాటలు చెప్పి ఇప్పుడు హెచ్‌సీయూకు కేటాయించిన భూములు బలవం తంగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. పభుత్వ ఆస్తుల పేరుతో విశ్వవిద్యాలయం భూము లు అమ్మేందుకే మిమ్మల్ని ప్రజలు గెలిపించారా అని ప్రశ్నించారు.






# కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది: కొండా దేవయ్య పటేల్

సోమాజిగూడ: మున్నూరుకాపులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మున్నూరుకాపులపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే మున్నూరుకాపుల జనాభా 40లక్షల వరకు ఉందని, గడిచిన పది సంవత్సరాల్లో మరో పది లక్షల పైగా పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 4.20 కోట్ల జనాభాలో కాపు, మున్నూరుకాపుల జనాభా 60 లక్షల వరకు ఉందన్నారు. రాష్ట్రంలో మున్నూరుకాపుల సంఖ్య అత్యధికంగా ఉందని సాక్షాత్తు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ అసెంబ్లీ సాక్షిగా పేర్కొన్నారని, కార్పొరేషన్, హాస్టళ్లు, నిధుల గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు. కానీ అవి వట్టి నీటి మూటలే నని గడిచిన సంవత్సర కాలంలో అర్థమైందాన్నారు. ఇప్పటికే ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి మున్నూరుకాపుల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సామాజికవర్గాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గత ఎన్నికల్లో సైతం అసెంబ్లీ సీట్ల కేటాయింపుల్లోనూ దోఖా చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్నూరుకాపులకు సముచిత స్థానం కల్పించారని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రి పదువులు కేటాయించారని, మున్నూరుకాపు మహిళలకు సైతం ప్రాధాన్యతన కల్పించడంతో పాటు కోట్లాది రూపాయల బడ్జెట్ సైతం కేటాయించిందన్నారు. కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరుకాపుల సంక్షేమానికి రూపాయి కూడా ఇవ్వలేదని, రెండు బడ్జెట్లో కేటాయించింది గుండు సున్నా అని విమర్శించారు. జనాభా దామాషా ప్రకారం కనీసం మూడు మంత్రి పదవులు ఇవ్వాలని, కాని కనీసం కార్పొరేషన్ చైర్మన్ కు కూడా నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ సామాజికవర్గంపై కక్షగట్టిందని ఆరోపించారు. సమగ్ర కులగణనలో మున్నూరుకాపులకు జరిగిన అన్యాయం మరే సామాజికవర్గానికి జరుగలేదని, సుమారు 60లక్షల వరకు జనాభా ఉంటే కేవలం 13 లక్షలని లెక్కలు చూపించారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన సామాజికవర్గంపై ఉన్న శ్రద్ధ బీసీ కులాలపై లేదన్నారు. ఈ నెల 13న జలవిహార్లో మున్నూరుకాపుగర్జన సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి అన్ని పార్టీలకు చెందిన వార్డు సభ్యుడి మొదలు ఎంపీ వరకు హాజరవుతున్నారని తెలిపారు. అలాగే మేలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో మున్నూరుకాపులగర్జన నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు గర్జన సన్నాహక కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్లు చందు జనార్ధన్,కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం పటేల్, తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర్లు జెనరల్ సెక్రటరీమంగళారపు లక్ష్మణ్ పటేల్, మున్నూరు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, ప్రముఖ మెజీషియన్ సామల వేణు,మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు బండి పద్మ, మున్నూరు కాపు డెవలోప్ మెంట్ ఫోరమ్ అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, ఆకుల వెంకట్రావు, నాయకోటి రాజు, సుంకరి నరహరి, పెరుక రమేష్ పటేల్, పద్మయ్య,జర్నలిస్ట్ ఫోరమ్ దదే వెంకట్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి, దీవకొండ తదితర ప్రముఖులు కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,మాజీ మంత్రులు జోగు రామన్న, శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావుల నాయకత్వాన మాజీ మంత్రి రామన్న ఆదిలాబాద్ వద్ద నెలకొన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్లాంటును తిరిగి తెరిపించాల్సిన అవసరం గురించి వివరించారు.బాగా వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ను అభివృద్ధి చేసేందుకు గాను అప్పటి కేంద్ర ప్రభుత్వం సీసీఐను నెలకొల్పిందని చెప్పారు.కొన్నేళ్లుగా ఈ కర్మాగారాన్ని మూసివేయడంతో వందలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడంతో వారి కుటుంబాలతో పాటు వేలాది మంది ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావులు మంత్రి కుమారస్వామి దృష్టికి తెచ్చారు.సీసీఐ ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి రామన్న ఆధ్వర్యాన ఢిల్లీకి వచ్చిన వివిధ పార్టీలు, సంఘాలకు చెందిన నాయకులు ఆదిలాబాద్ లో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించారు.ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర దామోదర్ రావు, మాజీ మంత్రులు రామన్న, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్, నాయకులు అందజేసిన వినతిపత్రాన్ని సావధానంగా చదివిన మంత్రి కుమారస్వామి ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుందని హామీనిచ్చారు.మంత్రి కుమారస్వామిని కలిసిన వారిలో బీఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,తుంగబాలు తదితరులు ఉన్నారు.

## మస్జిద్ లాంటి పవిత్ర స్థలంలో రాజకీయ జోక్యం తగదు: మహమ్మద్ ఇష్తాక్ గుల్షాని



జూబ్లీహిల్స్ ఏప్రిల్ 2 (వాయిస్ టుడే)ట్ర రాజకీయ దురుద్దేశంతోనే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఆదేశాలమేరకు, మరి కొంతమంది అక్రమంగా ట్రస్టీలు అని చెప్పుకుంటున్న వారు మస్జిద్ లాంటి పవిత్ర ప్రార్థన స్థలంలో గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని మస్జిద్ ఈ ఇబ్రహీం గుల్శని ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మహమ్మద్ ఇష్తాక్ గుల్షన్ ఆరోపించారు. పవిత్ర ప్రార్థన స్థలమైన మస్జిద్ లో పాగా వేసి ప్రెస్ మీట్ లు నిర్వహించడం అక్రమం అని అంతేకాకుండా మస్జిద్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని మస్జిద్ ఈ ఇబ్రహీం గుల్శని ఫౌండర్ ట్రస్టీలమైన తమపైనే జూబ్లీహిల్స్ శాసనసభ్యుల అండదండలతో అక్రమ ఆరోపణలు చేస్తూ దౌర్జన్యానికి తెగబడుతున్న షేక్ బాషా,హాజీ,మన్నాన్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బోరబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. షేక్ బాషా,హాజీ మన్నాన్ లను ఎప్పుడో మస్జిద్ విధుల నుండి తొలగించినప్పటికీ కూడా వారు మస్జిద్లో అక్రమంగా ప్రవేశించి తమపై గుండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. మస్జిద్ నుండి వచ్చిన ప్రతి ఒక్క పైసాకు తమ వద్ద లెక్కలు ఉన్నాయంటూ తెలిపారు. ఏ రోజు కూడా అసలు పైసలు ట్రస్టీలమైన తాము ఒక్క పైసా కూడా నేరుగా ముట్టుకోలేదు అని అక్కడ మస్జీద్ కి చెందిన ఇమామ్, కోశాధికారి ఖయ్యూం చేతుల మీదుగాని నిధులు వినియోగించబడుతున్నాయని అన్నారు. ఇప్పుడు అక్రమంగా తామే ట్రస్టీలం అంటూ మస్జిద్ లోకి ప్రవేశించి తాము అక్కడికి వస్తే చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చొరవ చూపి సమస్యను పరిష్కరించాల్సిందిగా అభ్యర్థించారు.

## విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుకు ధన్యవాదాలు

### ఎంపీ వద్దిరాజు




బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆదిలాబాద్ నుంచి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు సానుకూలత వ్యక్తం చేయడం పట్ల హర్షం ప్రకటిస్తూ పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నిజాం కాలంలో సైనిక అవసరాల కోసం ఆదిలాబాద్ వద్ద ఎయిర్ స్ట్రిప్ నిర్మించడం జరిగింది.మామూనూరుతో పాటు ఆదిలాబాద్ నుంచి కూడా విమానాలను నడిపించాల్సిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలతో పాటు పౌర విమానయాన మంత్రి రాంమోహన్ ను కలిసి వినతిపత్రమివ్వడం తెలిసిందే.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో మాట్లాడుతూ, తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్ నుంచి మాత్రమే పౌర విమానాలు నడుస్తున్నాయని,మామూనూరులో పనులను మరింత వేగవంతం చేయాలని, కొత్తగూడెం, నిజామాబాద్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం తెలిసిందే.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరుతూ లేఖలు రాసిన విషయం విదితమే.బీఆర్ఎస్ ఎంపీలు నలుగురు తనను కలిసి విజ్ఞప్తి చేయడం, తర్వాత రవిచంద్ర సభలో మాట్లాడుతూ కోరడంతో మంత్రి నాయుడు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.దీంతో,ఆదిలాబాద్ నుంచి సర్వీసులు ప్రారంభించేందుకు భారత వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

పౌరవిమాన సేవలకు భారత వాయుసేన అనుమతినివ్వడంతో బీఆర్ఎస్ ఎంపీలు సంతోషం ప్రకటించారు.ఈ విమానాశ్రయాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ),భారత వాయుసేన (ఐఏఎఫ్) సంయుక్త ఉపయోగించుకుంటాయని సమాచారం. ఎయిర్‌పోర్ట్ రన్‌వే పునర్నిర్మాణాన్ని, టర్మినల్,మౌలిక వసతుల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టి ఆరు నెలలో పూర్తి చేయాల్సిందిగా మంత్రి రాంమోహన్ సంబంధిత అధికారులను ఆదేశించి సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల బీఆర్ఎస్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్

పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ .2 (వాయిస్ టుడే) గోదావరిఖని: పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ ,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధనికులు బీదలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకే రకమైన బియ్యం

### కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్

ధనికులు బీదలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకే రకమైన బియ్యం తినే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తెల్ల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 90 లక్షల మంది తెల్ల రేషన్ కార్డు వినియోగదారులకు సుమారు మూడు కోట్ల మందికి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. నాడు స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూపాయి 90 పైసలకు రేషన్ బియ్యం ప్రభుత్వం తీర్మానించిందని ,ఆ తదుపరి పేదల పెన్నిధి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అట్టి పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులు పేదలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ఉగాది పండుగ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. రేషన్ షాప్ ల వారు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున రేషన్ కార్డులో ఉన్న వారందరికీ రేషన్ బియ్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలన్నిటిని ఒక్కొక్కటిగా అమలు చేయనున్నట్లు తెలిపారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మాత్రమే పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బిజెపి పార్టీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు దొడ్డు బియ్యము పంపిణీ చేస్తారు కానీ సన్నబియ్యం మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి తోకటి కిరణ్ యాదగిరి కేకే దుర్గారెడ్డి అంజయ్య చింటూ రాజమణి యాదమ్మ మహాదేవి సరిత భాగ్య అలివేలు తదితరులు పాల్గొన్నారు






## బీసీల పోరులో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ .2 (వాయిస్ టుడే) గోదావరిఖని: దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించిన బీసీల పోరు గర్జన లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘం నాయకులతో కలిసి రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు ఒక వరం: వొడితల ప్రణవ్

జమ్మికుంట ఏప్రిల్ 2 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జమ్మికుంట మండలం వావిలాల, మడిపల్లి గ్రామాలలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం లను పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం మడిపల్లి, అంకుషాపూర్ నూతన కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు గా ఉప్పుల సాంబశివరెడ్డి, మిల్కూరి తిరుపతిరెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరంనేని పరుశరాములు రావు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏగ్గేటి సదానందం వావిలాల, మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, ఉప్పుల సాంబశివరెడ్డి మాజీ వార్డ్ సభ్యులు ఏగ్గేటి కుమార్ స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మ్యాకమల్ల అశోక్ మాసాడి కిషన్ రావు చెన్నవేన రమేష్ కస్తూరి రాములు ఒగ్గు కుమారస్వామి బండి కుమార్ మిల్కూరి తిరుపతిరెడ్డి రామిడి సూర్యతేజారెడ్డి మహమ్మద్ ఫయాజ్ పల్లకొండ సమ్మయ్య పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

జమ్మికుంట ఏప్రిల్ 2 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో కరోనా సమయం నుండి ప్రతి ఒక్కరికి ఫ్రీగా రేషన్ బియ్యం సప్లై చేస్తున్న కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిణీ చేసే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోల బియ్యం నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నారు. కేవలం ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది కావున నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క రేషన్ దుకాణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని అదేవిధంగా ఇస్తున్న దాన్ని గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కంకణాల రమాదేవి, బచ్చు శివన్న, ఠాగూర్ రాజేష్ ,కైలాస కోటి గణేష్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, కేశ స్వరూప ,పొన్నగంటి రవికుమార్, ఉడుగుల మహేందర్, యమసాని సమ్మయ్య, చిరియాల విజయ్ ,కనబోయిన బద్రి, కురుమిళ్ళ అశోక్, పోడేటి అనిల్, సదానందం, బొజ్జ శరత్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 2 : బోయినిపల్లి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శినాగుల సాంబయ్య గౌడ్, మండల కోశాధికారి మెరుపుల గంగాధర్ గౌడ్, వీరగోని ప్రవీణ్ గౌడ్, బండారి మహేందర్ గౌడ్, ఉయ్యాల తిరుపతి గౌడ్, బుర్ర లచ్చయ్య గౌడ్, నల్లగొండ శ్రీనివాస్ గౌడ్, ఉదారి నరసింహ చారి, ఎడపల్లి పరుశరాములు, బోయిని మల్లేశం యాదవ్, గుంటి తిరుపతి, పెగ్గర్ల రాజశేఖర్, ఎడపల్లి నర్సయ్య, దుద్దెల రాజయ్య,సందరగిరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నగర పాలక కార్యాలయంలో కౌంటర్ ఓపెన్

పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ .2 (వాయిస్ టుడే) గోదావరిఖని:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి %ఁ% జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) %ఁ% అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్ సి , ఎస్ టి , బి సి , మైనారిటీ , ఇ బి సి ( ఇ డబ్లు ఎస్ ) కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14 వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ ( https://tgobmms.cgg.gov.in)లో ధరఖాస్తు సమర్పించి హార్డు కాపీలను నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోలేని వారు నిర్ణీత ప్రోఫార్మా లో ధరఖాస్తు పూరించి ఆధార్ , రేషన్ కార్డు / తాజా ఆదాయ ధృవీకరణ పత్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి నేరుగా అందించినా నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రవాణా వాహనాల యూనిట్ల కు ధరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ , వ్యవసాయ రంగ యూనిట్లకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం , వికలాంగులైతే సదరమ్ ధ్రువీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సిఉంటుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ధరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. యాభయ్ వేల లోపు యూనిట్లకు వంద శాతం , లక్ష లోపు యూనిట్లకు 90 శాతం , రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనభై శాతం , నాలుగు లక్షల లోపు యూనిట్లకు డెబ్బది శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు . యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం గా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐఎన్ టిఎస్ ఓ ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

### పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ కుమార్ అభినందనలు



హుజురాబాద్ ఏప్రిల్ 2 (వాయిస్ టుడే ): హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలవిద్యార్థులు నిన్న ప్రకటించిన ఐఎన్ టిఎస్ఓ ఫలితాలలో సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఎన్ టిఎస్ ఓ లెవెల్ టు పరీక్షలో మన విద్యార్థులు శ్రీ హర్షిత, చిలుక మారి వర్షిని, సకినపల్లి శ్రీజ, మేఘాన్స్, భరత సాత్విక అభినందిక, పలలేని సాయి పొద్దుటూరు సహస్ర రెడ్డి సత్తా చాటారని నేషనల్ లెవల్ లో వరుసగా మొదటి రెండవ, మూడవ, నాలుగవ, ఐదో బహుమతులు పొందారని ఇవే కాకుండా 78 మందికి కన్సోలేషన్ ప్రైసెస్, ఏడుగురికి స్పెషల్ ప్రైసెస్ పొందారని పాఠశాల ప్రిన్సిపల్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం ముద్రగోల రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డిఎన్ శ్రీనివాస్, రజిత, మల్లేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ ముందుండాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జి అబ్దుల్ అమీర్

కరీంనగర్, ఏప్రిల్ 02(వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ ముందుండాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ జిల్లా ఇంచార్జి అబ్దుల్ అమీర్ అన్నారు.కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అబ్దుల్ అమీర్ మరియు రాష్ట్ర కార్యదర్శి ఎరంశెట్టి వినోద్ పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు.త్వరలో జిల్లా అంతటా పర్యటిస్తామని అన్నారు. రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వం ఇచ్చే ప్రతి పిలుపు లో మండల స్థాయి నుండి రాష్ట్ర కమిటీ వరకు ఉన్న అందరూ పాలుపంచుకోవాలని అన్నారు. హెచ్ యుసి భూముల మీద ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని, సామాజిక మాధ్యమంలో చురుకుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, ఫహద్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు కృపసాగర్, హుజురాబాద్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మానకొండూరు అధ్యక్షుడు అట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, నాగరాజు, కరీంనగర్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్, నగర అధ్యక్షుడు ఉప్పరి విశాల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఓరుగంటి కిషోర్, తోర్తి అరవింద్, ఎల్లపల్లి సిద్ధార్థ్, చిన్నాల శ్రీకాంత్, వెలమ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 02 (వాయిస్ టుడే): జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ కోతిరాంపూర్ లోని గాంధీ విగ్రహం నుండి ఘనంగా ప్రారంభించి 9,10,31,32,50 డివిజన్ల మీదుగా కొనసాగించి కమాన్ కూడలి వద్ద ముగించారు.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడై వంద సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా జై బాపు అని పార్లమెంట్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేడ్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అందుకే జై భీమ్ పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా జై సంవిధాన్ అభియాన్ పేరుతో ప్రజల్లోకి వెళు _న్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల




శ్రీనివాస్,%ూజ% సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్యా,గంగుల దిలీప్, కోడూరి రవీందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్స్ భోమన్న, ఉమాపతి, నీతికుంట యాదన్న, సరిల్లా ప్రసాద్, బుచ్చి రెడ్డి,గంట కళ్యాణి శ్రీనివాస్,చెర్ల పద్మ, మహాదేవుని భార్గవి, వంగల సాగర్,నవాబ్ భాయ్, దన్న సింగ్, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఇల్లందకుంట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు

### సమీక్ష సమావేశం నిర్వహించిన పాడి కౌశిక్ రెడ్డి





ఇల్లందకుంట ఏప్రిల్ 2 (వాయిస్ టుడే ): రెండో భద్రాదిగా ఖ్యాతి గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారాముల ఆలయంలో ఈ నెల 6వ తేదీ, ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ పునీత కార్యక్రమం ఘనంగా జరిగేందుకు హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి అధికారులను సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇల్లందకుంటలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ మరియు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణ మహోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ పవిత్ర కార్యానికి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలి, స్వామివారి భక్తి సేవలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. కళ్యాణానికి 30,000 – 40,000 మంది భక్తులు హాజరవుతారని, వారు ఎలాంటి ఇబ్బంది పడకుండా తాగునీటి సరఫరా, శానిటేషన్, మెడికల్ క్యాంప్ వంటి ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఏ చిన్న అంతరాయం కూడా కలగకూడదని, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్థానిక మిల్లర్లు సహాయ సహకారాలు అందించాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్క పార్టీ సహకరించాలి, ఆలయ పరిసరాల్లో ఏ రాజకీయ ఫ్లెక్సీలు పెట్టకూడదని స్పష్టం చేశారు. తలంబ్రాలు మరియు ఆలయ నిధుల వినియోగం పూర్తిగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో జరగాలని, జిల్లాకు ముగ్గురు మంత్రుల్లో ఎవరు వచ్చినా తాను వారితో కలిసి పాల్గొంటానని తెలిపారు.

కేసీఆర్ హయాంలో శ్రీరామ నవమి కోసం కలెక్టర్ అకౌంట్ నుంచి రూ. 10 లక్షలు కేటాయించేవారని, అదే విధంగా ఈ ఏడాది కూడా ఆ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆలయ ఇంచార్జ్ ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం విజయవంతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు.

# కరీంనగర్ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం అడ్డు పడుతుంది: మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, ఏప్రిల్ 02(వాయిస్ టుడే): కరీంనగర్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మోకాలు అడ్డుతూ అబద్దాలు ప్రచారం చేస్తుంది అని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో యువకులు, విద్యార్థులు, క్రీడల పట్ల ఆసక్తి ఉండి ప్రావీణ్యం సంపాదించాలన్న ఆలోచనలో ఉన్నారు. అవకాశాలు లేక చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ ను కలవడం జరిగింది. క్రీడా కారులకు అంభేడ్కర్ స్టేడియంలో సరైన వసతులు లేవనే విషయాన్ని క్రీడ శాఖ మంత్రి దృష్టికి తీసుకెల్లి సౌకర్యాలు కల్పించాలని వినతి సమర్పించారు.క్రీడా సదుపాయాలు కల్పించాలని కోరుతూ అంభేడ్కర్ స్టేడియం అభివృద్ధి కి నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది. అంభేడ్కర్ స్టేడియం లో క్రీడాకారులు, యువకులు, విద్యార్థుల కోసం 400 మీటర్ల సింథటిక్ ట్రాక్ ను అందుబాటులోకి తేవాలని, రాత్రి సమయంలో కూడ క్రీడలు జరిపేందుకు సదుపాయంగా ఉండాలని ఫ్లడ్ లైట్స్, స్టేడియం గ్యాలరీలో పై కప్పు ఏర్పాటు చేయాలని మన్ సుక్ మాండవీయ ను కోరడం జరిగింది. కేంద్ర మంత్రి మన్ సుక్ మాండవీయ పూర్తి స్థాయిలో హామీ ఇచ్చి డీపిఆర్ పంపిస్తే వెంటనే సాంక్షన్ ఇస్తామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. అందులో మాకు పాల్గొనే అవకాశం కల్పించిన క్రీడా శాఖ మంత్రి మన్ సుక్ మాండవీయ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు.క్రీడలు మనిషి జీవితంలో ఒక భాగం. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంను కల్పించేవి క్రీడలు. 25 కోట్ల రూపాయల నిధులతో స్టేడియం లో సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చినందుకు ఇద్దరు కేంద్ర మంత్రులకు నగర ప్రజల పక్షాణ ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.గతంలో కూడ స్మార్ట్ సిటీలో ఇండోర్ స్టేడియం ఆధునీకరణ, బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, హాకీ గ్రౌండ్, స్టేడియం చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయడం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇతర సౌకర్యాలు అన్ని కూడ బండి సంజయ్ గారి నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది. అధికార పార్టీలో కొనసాగుతున్న మంత్రి ఒక వైపు, గత ప్రభుత్వంలో మంత్రి గా పనిచేసిన నాయకులు మరో వైపు నగర మంచి నీటి సదుపాయం విషయంలో తప్పుడు సమాచారం ఇస్తూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారు.కరీంనగర్ నగరంలోని లోయర్ మానేరు డ్యాంలో ప్రజల త్రాగు నీటికి సరపడా నీటిని నిల్వ ఉంచాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ కూడ గతంలో మంత్రిగా ఉన్న నాయకులు పాటించలేదు, ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి దాన్ని పాటించక పోవడం చాలా దారుణం. అమృత్ లో 132 కోట్ల రూపాయలు వెచ్చించి, నగరంలో త్రాగు నీటి కోసం కొత్తగా రిజర్వాయర్ నిర్మాణం చేస్కోని, పైపు లైన్లు వేసి సరిపడ మోటార్లు ఏర్పాటు చేస్కోని గత నాలుగు సంవత్సరాలు ప్రతి రోజు నీరు ఇచ్చిన నగరాన్ని ఈ రోజు ప్రజలు త్రాగు నీటి కోసం ఎదురు చూసేలా చేసిన నాయకులు వీరిద్దరు అన్నారు. ప్రజలకు తాగు నీరు అందించాలనే ఆలోచనలు మరిచి ఇద్దరు ఒకరి పై ఒకరు వాఖ్యలు చేస్కుంటూ సమస్యను తప్పుదారి పట్టించడం దుర దృష్టకరం.మల్లీ 147 కోట్ల రూపాయల పనులు అమృత్ 2 లో జరుగుతున్నాయి.నగర ప్రజలకు వేసవి కాలంలో త్రాగు నీరు అందుబాటులో లేకుండా ఇబ్బందుల్లోకి నెట్టిన నాయకులు సమాదానం చెప్పాలని డిమాండ్. దిగువకు నీరు విడుదల చేస్తున్నా ఇద్దరు నాయకులు పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు.మానేరు డ్యాంలో 2 టీఎంసీల సిల్ట్ ఉందని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది.మరీ డ్యాంలో ప్రజలకు సరిపడా నీటి మట్టం ఎక్కడ ఉందో చెప్పాలి. దిగువకు నీరు వదులుతూనే డ్యాంలో సరిపడ నీరు ఉంది ప్రజలకు డోకా లేదని ప్రభుత్వ పెద్దలు చెప్పడం హాస్యాస్పదం. ఇదెక్కడి ద్వంద నీతి అని ప్రశ్నిస్తున్నాను.మిడ్ మానేరులో నీరు లేకుండా 3 టీఎంసీల నీరు లోయర్ మానేరు డ్యాంకు ఎక్కడి నుండి వస్తాయో చెప్పాలి.కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో 279 కోట్ల రూపాయల నిధులు తాగు నీటికోసం ఇచ్చింది. ప్రతి రోజు నీరు వస్తే మహిళలు సంతోషం వ్యక్తం చేసిన పరిస్తితి. ఇలాంటి మహిళలను కష్టపెట్టడం మానుకొండి.ఉన్న సౌకర్యాలు తొలగించి కొత్త సౌకర్యాలు కూడ కల్పించక పోవడం దారుణం. ప్రజలకు ప్రతి త్రాగు నీరు ఇచ్చేంత నీరు డ్యాంలో నిల్వ ఉంచాలి. ఆదిశగా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీస్కోవాలని నగర ప్రజల పక్షాణ డిమాండ్ చేస్తున్న. గత సంవత్సరం ఏప్రిల్ లో 5 టీఎంసీలకు తీసుకొచ్చారు.ప్రస్తుత ప్రభుత్వం 3 టీఎంసీల కు పడగొట్టింది.త్రాగు నీరు ఎక్కడ నుండి ప్రజలకు అందిస్తారో అధికారంలో ఉన్న నాయకులు స్పష్టం చేయాలి.లా కళాశాల విషయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిల్లీలో కేంద్ర న్యాయ శాఖ మంత్రిని కలిసి వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు.దానికి సానుకూల స్పందన వచ్చింది.ఇంజనీరింగ్ కళాశాల తరలింపు విషయం చాలా దారుణం.యూనివర్సిటీ పరిదిలోనే నిర్మాణం చేయడం సమంజసం అన్నారు.



## పేదలందరికీ సన్నబియ్యం అందించడమే లక్ష్యం

**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకేపల్లి రవీందర్ రెడ్డి**

పెద్దవంగర, ఏప్రిల్ 2 (వాయిస్ టుడే): రాష్ట్రంలోని పేదలందరికీ సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చిట్యాల గ్రామ ఎంపీటీసీ క్లస్టర్ సమన్వయకర్త డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిట్యాల గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలందరికీ పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయే పథకం అన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా ఈ పథకాన్ని రద్దు చేయలేరన్నారు. దేశంలోనే అత్యధి కంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిందన్నారు. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉందన్నారు. రైతుల శ్రమ ఎక్కడికి పోదని ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామన్నారు. కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, పెద్దవంగర మండల యూత్ ఉప అధ్యక్షుడు ఆవుల మహేష్, గ్రామ చిట్యాల గ్రామ మహిళా అధ్యక్షురాలు మొగలగాని శారద, బ్లాకు ఉపాధ్యక్షురాలు వల్లపు లావణ్య, చిట్యాల గ్రామఉపాధ్యక్షులు ఆవుల బాలయ్య, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు గుంటుక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుంటగా యాదగిరి, పబ్బోజు శంకరాచారి, కార్పాటి లక్ష్మయ్య, పులుగుజ్జ శ్రీధర్, ఆవుల వెంకన్న, యూత్ నాయకులు పాక వెంకటేష్, ఈదురు భాష, ఈదురు సతీష్ ఈదురు వినోద్,చిట్యాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నారా బోయిన రామ్ చరణ్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఖమ్మం, ఏప్రిల్ 2 ( వాయిస్ టుడే) : రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని, అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో

టీడబ్ల్యూజేఎఫ్, ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవ్, షేక్ జానీపాష, మధుశ్రీ, దేవేందర్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అర్షద్, గణేశ్, ఫయాజ్, జాకీర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# యూనివర్సిటీ భూములవేలం ఆపకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

### తొర్రూరులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

తొర్రూరు, ఏప్రిల్ 2 వాయిస్ టుడే : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను ఆపి యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి అప్పజెప్పాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పతనం తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ గాంధీ సెంటర్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ, హైదరాబాద్ హెచ్ యుసి లో విద్యార్థులు ప్రజా సంఘాల పై పెట్టిన కేసులను విరమించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర రాజకీయము భూమి కేంద్రంగా సాగుతున్నది భూముల్లో పేదలు ఎర్రజెండాలను పాతిన కార్యక్రమాలను చూశాము.




కానీ భూమిని పరిరక్షించాలని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దని పోరాటాలు చేయడము అరుదుగా చూస్తాం. 400ఎకరాల భూమి ప్రభుత్వము అమ్మ వద్దని ప్రతిపక్ష పార్టీలతో పాటు విద్యార్థి సంఘాలు పోరాటం చేస్తుంటే ప్రభుత్వం నిస్సిగ్గుగా వేలం వేస్తోంది అని వారు అన్నారు. వేలంపాట వేసిన భూములను అమ్మడం వలన పర్యావరణ%శీ% దెబ్బతింటుందని, జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్ తరాల విద్యార్థులకు చదువుకోవడం కోసం భూములు లేకుండా పోతుంయని, ఆ భూములలో యూనివర్సిటీకి సంబంధించిన ఇతర పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఆ భూమి పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ వేలంపాటను వెంటనే విరమించుకోవాలని ప్రతిపక్ష నాయకులపై, విద్యార్థి సంఘాల నాయకులు పై పెట్టిన కేసులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, దోనక దుర్గయ్య, కోమ్మనబోయిన యాకయ్య, గజ్జి రామ్మూర్తి , నజీర్, దొమ్మటి సోమయ్య , కొండ అయిలమల్లు, మైపాషా, వెంకటేశ్వర్లు, రవి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కిలో రేషన్ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఖర్చు పెడుతుంది.

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి, ఏప్రిల్ 02 (వాయిస్ టుడే): రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు 40 రూపాయలు ఖర్చు పెడుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు.బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్ణకొండ, కొలిమికుంట, భూపాలపట్నం గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని, ప్రతి కిలో బియ్యంపై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని , దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. బియ్యంలో 75శాతం సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతెంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యంతో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు,గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్,మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి , ముంజాల అశోక్,మద్ది శ్రీనివాస్, జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్,ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, దుర్మట్ల గంగరాజు,మునిందర్, , అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్,మడిపెల్లి రాజు పాల్గొన్నారు.



## పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేది సన్న బియ్యం పథకం

**చొప్పదండీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**రామడుగు మండలం వెధిరలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం.**

రామడుగు,ఏప్రిల్ 02 (వాయిస్ టుడే): దేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.ఈ పథకం పేదలకు ఒక వరమని, ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు.ఇది ఒక గొప్ప అవకాశమని,ఈ పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని రామడుగు మండలం వేదిర గ్రామంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సన్న బియ్యాన్ని లబ్దిదారులకు అందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని,ఏ ప్రభుత్వం ఉన్నా సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి తీరాల్సిందేనని పేర్కొన్నారు.ఆ విధంగా పేదల కోసం పకడ్బందీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందుకు నిదర్శనమే సన్నబియ్యం పథకం ప్రారంభించడమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసలు కలలో ఈ పథకం అమలు అవుతుందని ఊహించలేదని,ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఏ రాష్ట్రంలోనూ ఈ పథకం అమలు కావడం లేదని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు.దేశ చరిత్రలోనే ఈ పథకం విప్లవాత్మక మైనదని, పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరనీ, పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారని తెలిపారు.వీటన్నింటికీ ముఖ్యమంత్రి చెక్ పెట్టాలనే ఉద్దేశంతోనే ప్రతి పేదవారి ఇంటా ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీనీ ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు.ఈ పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటామని తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 3 ఏప్రిల్ 2025



## డిఎంహెచ్ఓను కలిసిన గిరిజన నాయకులు

తొర్రూర్ వాయిస్ టుడే ఏప్రిల్ 02మహబూబాబాద్ జిల్లా నూతన డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన భూక్య రవి రాథోడ్ ను బుధవారం గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తొర్రూర్ మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జైసింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ జిల్లా డిఎంహెచ్వో గా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమన్నారు. జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. వైద్యం సక్రమంగా అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, ధరావత్ బాలు, ధారావత్ శశి తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల వద్ద మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

### ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కేంద్రానిదే

ఖమ్మం, ఏప్రిల్ 2 ( వాయిస్ టుడే): రాష్ట్రంలోని రేషన్ షాపుల వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించేందుకు ఈ చర్య తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుతున్న సన్న బియ్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దీనిని నిలువరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### కేంద్ర సహాయంతోనే సన్న బియ్యం పంపిణీ

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత రేషన్ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామ్యం కేంద్రానిదేనని కోటేశ్వరరావు తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పూర్తిగా తన పేరుతో ప్రచారం చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. “ప్రతి రేషన్ షాప్ వద్ద మోడీ ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కేంద్రం అందిస్తున్న సహాయాన్ని ప్రజలకు తెలియజేయాలి. ఇందులో నిజమైన ధ్రువీకరణ ఉండాలి” అని ఆయన పేర్కొన్నారు.

### కలెక్టర్ సానుకూల స్పందన

జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బీజేపీ నాయకుల వినతిని స్వీకరించారు. రేషన్ షాపుల వద్ద ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇస్లాంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదు

### – గొల్లగూడెం ఈద్గా ముతవల్లి ఎం.డి. ఇలియాస్

ఖమ్మం, ఏప్రిల్ 02 ( వాయిస్ టుడే ) మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై కొంతమంది నాయకులు చేసిన వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయి. మత పరమైన వేడుకల్లో, ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమే. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా అదే భావనతో ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది. ఎవరు ఎక్కడ ఉన్నా, మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుంది. ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించాలి, ఆహ్వానించాలనే చెపుతుంది. పువ్వాడ అజయ్ కుమార్ ఈద్గాలో పాల్గొనడం, ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనం. దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా, సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుంది. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియ చేసుకుంటారు. కానీ దురదృష్టవశాత్తు పవిత్ర రంజాన్ రోజున కొందరు వ్యక్తులు, మాజీ మంత్రి అజయ్ కుమార్ పట్ల చేసిన వ్యాఖ్యలను, గొల్లగూడ ఈద్గా ముతవల్లి మొహమ్మద్ ఇలియాస్ తీవ్రంగా ఖండించారు.




## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీప భూముల వేలం నిలిపివేయాలని బీజేపీ నేతల నిరసన

ఆసిఫాబాద్ జిల్లా, కాగజనగర్, వాయిస్ టుడే : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ భూముల వేలాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం నిరసన చేపట్టారు. ఈ నిరసనలో సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కూడాపాల్గొన్నారు. నాయకులు ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. భూముల వేలం జరిగితే సామాన్యులకు నష్టం జరుగుతుందని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే వేలాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, “తెలంగాణ ప్రభుత్వ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ వేలాన్ని ఇలాగే కొనసాగిస్తే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం” అని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పనులకు అంకురార్పణ

**శాస్త్రోక్తంగా పూజలు చేసి పనులను ప్రారంభించిన నేతలు**

**సభకు 5నుంచి 10లక్షల మంది హాజరయ్యే అవకాశం**

**పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన, త్యాగాలు చేసిన నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 14 ఏండ్లు తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి తెలంగాణను దేశంలోనే నంబర్ 1గా నిలిపిన నాయకుడు కేసీఆర్ 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందించారని మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న చింతలపల్లి గ్రామ శివారు వ్యవసాయ భూముల్లో ‘బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ’ అంకురార్పణ పనులకు సభా వేదిక నిర్మాణ పనులకు బీఆర్ఎస్ నేతలు కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 15 నెలలుగా తెలంగాణ ప్రజల గొంతుకగా, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ అసమర్థ పాలనపై పోరాడుతుందని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ రజతోత్సవ వేడుకలకు వరంగల్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. సభను విజయంతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. లక్షలాది మంది సభకు స్వచ్ఛందంగా తరలి వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగను ఎల్కతుర్తి గడ్డ మీద నిర్వహించుకోవడం, ఇందుకు అవకాశం ఇచ్చిన కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. సభను నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన రైతులకు సతీష్ బాబు కృతజ్ఞతలు చెప్పారు. సభకు వచ్చే ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దాదాపు 160 ఎకరాల్లో సభను నిర్వహించనున్నామని, అందుకు సంబంధించిన పనులకు నేడు అంకురార్పణ చేశామన్నారు. 1200 నుంచి 1600 ఎకరాల్లో పార్కింగ్ ఇతర వసతులు కల్పిస్తున్నామని, 5 లక్షల నుంచి 10 లక్షల మంది ప్రజలు సభకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు కావాలసిన వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నామని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో, సాధించిన తెలంగాణ అభివృద్ధిలో ఓరుగల్లుకు ప్రముఖ పాధ్యానతను ఇచ్చారన్నారు. నాడు ఉద్యమంలో, నేడు తెలంగాణ ప్రజల కోసం ప్రతిపక్షంలోనూ ప్రజల గొంతుకై వినిపించేందుకు వరంగల్ గడ్డ వేదిక కానుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 27న నిర్వహించనున్నాం మహాసభ పనులను సమర్థవంతం పూర్తి చేస్తామని తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, శంకర్ నాయక్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, సభా పర్యవేక్షకులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు, పార్టీ పెద్దలు గ్యాదరి బాలమల్లు, మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, చింతం సదానందం, యువ నాయకులు వొడితల ఇంద్రనీల్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదా కిరణ్, నాయకులు నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, రాకేష్ రెడ్డి, పులి రజినికాంత్, జోరిక రమేష్, రామ్మూర్తి, చింతల యాదగిరి, స్థానిక ఎల్కతుర్తి నాయకులు పాల్గొన్నారు.



## మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఏప్రిల్ -02 ( వాయిస్ టుడే) ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండలాల్లో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్ ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ డిజైన్ సెంటర్ స్థాపనకు సహకరించాలి.

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 2 ( వాయిస్ టుడే)బీ తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ డీసీ) స్థాపనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. 377 నిబంధన కింద ఈ మేరకు బుధవారం లోక్ సభలో ప్రస్తావించారు.

### కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రిని ఖమ్మం ఎంపీ కోరిన అంశాలు ఇలా..

తెలంగాణ ప్రభుత్వం నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ డిజైన్ సెంటర్ నెలకొల్పాలని ప్రతిపాదిస్తోంది. సాంకేతిక పరంగా, హస్తకళలకు కేంద్రంగా తెలంగాణ అనువైన ప్రదేశం.

ఎన్ డీసీ ద్వారా పరిశ్రమలు, స్టార్టప్‌లు కళాకారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మరియు పరిశోధన సేవలను అందించే అత్యాధునిక సదుపాయం లభిస్తుంది.

ఉత్పత్తి నాణ్యత మరియు మార్కెట్‌ను చేరుకోవడంలో సహాయపడటం దీని లక్ష్యం. తెలంగాణ యొక్క బలమైన చేనేత, వస్త్ర మరియు హస్తకళా సంప్రదాయాలు, పెరుగుతున్న ఐటీ రంగాలతో కలిపి, ఆధునిక నైపుణ్యాలకు వారధిగా, సరైన గమ్యస్థానంగా ఉంటుంది.

దీని ఏర్పాటుకు..అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

తెలంగాణలో ఎన్‌డీ సీ ని ఏర్పాటు చేయడం వల్ల మేక్ ఇన్ ఇండియా, మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధిని పెంపొందించడానికి దోహదం చేస్తాయి అని.. పేర్కొంటూ.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పరిశీలించి..సానుకూల నిర్ణయం ప్రకటించాల్సిందిగా కోరారు.


# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం

**-జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి**

**-కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ**



తొర్రూరు వాయిస్ టుడే ఏప్రిల్ 02 రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు, ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి.రమణ, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విశ్రాంతి ముందు ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చత్రపతి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారని, పేద ప్రజలకు అండగా నిలిచి దోపిడి పాలనకు వ్యతిరేకంగా భారత మాత ఉక్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,జిఏస్పీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెఎస్ పిఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె.మహేష్ కుమార్ గౌడ్,ఎస్ఎస్ పిజిఏ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్,అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్,సంఘం నాయకులు చామకూరి ఐలయ్య గౌడ్, చీకటి శ్రీనివాస్, మోడం వెంకన్న, గుణగంటి మోహన్, అనపురం వెంకన్న,సోమయ్య గౌడ్,శోభన్ బాబు,నిమ్మల వెంకన్న, జలగం రామ్మూర్తి గౌడ్, కోటగిరి కుమార్,తాళ్లపల్లి బిక్షం గౌడ్, మోడం సోమ నర్సయ్య, కుంభం జగన్నాథం,కొయ్యడ సాంబశివ, మెరుగు రమేష్,ఊడుగుల రాజ్ కుమార్, దీకొండ మధు, పెరుమాండ్ల రవి, మహేష్ గౌడ్, గట్టు కమలాకర్,జలగం రవి, పనస ప్రవీణ్ గౌడ్,ఎల్లా గౌడ్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.



# గాలికి వదిలేసిన సిసి రోడ్ల నిర్మాణం.. అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

**అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన ప్రజల యొక్క మాటలను పెడచెవినపెడుతున్న అధికారులు**

**కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుకున్న ప్రజలు**

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 2 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దాదాపు నెల రోజుల క్రితం పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు అయితే నాణ్యత లేకుండా భూమి మీదే ఇసుక కంకర సిమెంట్ మిక్స్ చేసి వారికి ఇష్టం వచ్చినట్టు గా ఒక లేయర్ పోసి చేతులు దులుపుకున్నారు అప్పటినుండి దాదాపు నెల రోజులు గడుస్తున్నా దాన్ని పట్టించుకునే నాధుడే ఎవరు మీరు అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం సమాధానం కూడా ఇవ్వడం లేదు ఫోన్ కూడా ఎత్తడం లేదు గత నెల రోజుల్లో ఉంచాలి. వాటికి నీరు పోసిన వారు కూడా లేరు ఎన్నిసార్లు కాంట్రాక్టర్స్ నీటిని సిసి రోడ్లపై పోయాలని చెప్పిన అతను పట్టించుకోవడం లేదు అధికారులకు చెప్పిన ఎవరూ పట్టించుకోవడం లేదు ప్రజలు ఎన్నిసార్లు పురపాలక సంఘం కమిషనర్ కు ఫోన్ ద్వారా



తెలియజేసిన కమిషనర్ స్పందించడం లేదు కాంట్రాక్టర్ ని పిలిచి కారణం అడగడం లేదు అసలు ఏం జరుగుతుంది ఎందుకు నెల రోజుల నుంచి పనిని ఆఫ్ చేశారు అని ప్రశ్నించే వారే కరువయ్యారు రాజకీయ నాయకులు కూడా ఎవరు కూడా స్పందించడం లేదు ప్రజలు నడుస్తుంటే కంకర రాళ్లు గుచ్చుకుంటుంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న చాలాసార్లు అధికారులకు ఫోన్ చేసి విసిగిపోతున్నారు ఇకనైనా అధికారులు స్పందించి సీసీ రోడ్ల నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలని అంతేకాకుండా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘ కమిషనర్ మరియు టౌన్ AE ఈ విషయంలో చొరవ తీసుకొని ప్రజలకు మంచి జరిగే విధంగా శ్రద్ధ చూపాలని హుస్నాబాద్ పట్టణ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు ఈ విషయంలో ఎంత మేరా అధికారులు వారి పనినిసక్రమంగా నిర్వహిస్తారో లేదో చూద్దాం.

## సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ లక్ష్యం

**జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 2: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన లభిస్తోందని అయన అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం 3 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయనుందని ఇందులో 60 శాతం నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు. దాదాపు 5 లక్షల మందికి 6,000 కోట్ల మేర ఈ రుణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరు. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ అమలు చేయడం రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు అని అన్నారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రాజీవ్ వికాసం, పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఎల్లారెడ్డి నూతన డిఎస్పీ శ్రీనివాస్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ గైని శ్రీకాంత్



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 2: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి డిఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ శ్రీనివాస్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డిఎస్పి ఎస్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు తెలియని విశేషాలను అందించడమే కాకుండా ప్రతి ఒక్క విషయాన్ని ప్రజలకు చేరువేసేలా ఏ అధికారైన తప్పు చేస్తే అది తప్పు అని రాసే వ్యక్తి జర్నలిస్ట్ అని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు అన్నారు.

## ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవం వేడుకలు

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 2: కామారెడ్డిలో బుధవారం ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 108 అంబులెన్స్ జిల్లా మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను కాపాడడానికి ఉద్యోగులు మరింత ఉత్సహంగా పని చేయాలని సూచించారు. కృష్ణ స్వామి, సురేశ్, శంకర్, రాజేందర్, పైలెట్స్ విజయకుమార్, బాల నరసింహులు, కార్తీక్, రాజయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.





## రెవెన్యూలో కామారెడ్డి ఆర్టీఏ స్టేట్ టాప్

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 2: రెవెన్యూ వసూళ్లలో కామారెడ్డి ఆర్టీఏ(%=ూా%) రాష్ట్రంలోనే టాప్‌లో నిలిచింది. ఈ మేరకు డీటీఓ శ్రీనివాస్ రెడ్డి(%ఋూ ాతీఱఅఱఋుం =వసఎఎ%) తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కార్యాలయంలో కేక్ కట్(%ఋునివ జఓ%) చేసి సంబరాలు జరుపుకున్నారు. గతేడాది లక్ష్యం రూ.63 కోట్లు ఉండగా, ఈసారి రూ.73 కోట్ల లక్ష్యానికి గాను రూ. 68.19కోట్లు (92.4 శాతం) వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో సిబ్బంది ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. అలాగే, హెల్మెట్(%ఎవశ్రీఎవ్%) ధరించక ఏటా సుమారు 240 మంది మృత్యువాత పడుతున్నారని, ఈ సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ ఎజాజ్ అహ్మద్, ఏఎంవీఐలు భిక్షపతి, అఫ్రోజ్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులు చదువులో రాణించాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.......**

పాలేరు, ఏప్రియల్ 2 (వాయిస్ టుడే )..............నియోజకవర్గంలోని కట్టుకాచారం గ్రామంలో యుపిఎస్ విద్యార్థులకు 50మందికి మధ్యాహ్న భోజన ప్లేట్లను బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో మంచిగా రాణించి భవిష్యత్ లో ఉన్నత స్థాయి చేరుకొని,ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ వి చారి,కళ్లెం శేషిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ సెక్రటరీ,గ్రామ పెద్దలు పుల్లయ్య,సైదులు నాయక్, పీరు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వేల్పుల సంఘయ్య ఏదులపురంలో ఇటీవల మరణించాగా భూక్యా సురేష్ నాయక్ మృతుని స్వగృహానికి వెళ్లి మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివ్వాళ్ళర్పించారు. తొలుత కుటుంబ సభ్యులను పరామర్శించి మానసిక ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా భాధితులకు ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెం శేషిరెడ్డి, సురేష్, ఉపేందర్, లోకేష్, నవీన్తదితరులు పాల్గొన్నారు.



## లింగంపేట మండల అధ్యక్షుడు గుండా బాల్ కిషన్ ఎన్నుకోవడం జరిగింది

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 2 : జరిగిన మండల మున్నూరు కాపు సంఘం సమావేశంలో లింగంపేట మండల అధ్యక్షుడు గుండా బాల్ కిషన్ మరియు మండల ఉపాధ్యక్షులు కొలిమి రాములు గారు మరియు గాలె%శీ% అంజయ్య గారు మండల సలహాదారులు శంభుల సాయిలు గారు హీరో షోరూం కాశిరాం. విజయ్ కుమార్ గారు పాల్గొనడం జరిగింది. నేటి విషయం ఏమనగా లింగంపేట మండల రైతు కమిటీ అధ్యక్షుని ఎన్నిక జరిగినది అధ్యక్షునిగా జక్కా పెంటయ్య గారు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వివిధ మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది . జై మునుర్కాపు జై జై మున్నూరుకాపు



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 2( వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గండి కుమార్ గౌడ్ తో పాటుగా పలువురు గౌడ సంఘ సభ్యులు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలనాటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పౌరుషాన్ని గుర్తు చేసుకుంటూ ఆనాటి మొగల్ చక్రవర్తుల పాలనలో బడుగు బలహీన వర్గాల అణచివేతపై వ్యతిరేకంగా పోరాడిన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మ భూమయ్య గౌడ్ ,ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి కుమారస్వామి, నల్లగొండ నర్సింగం గౌడ్, పంజాల సంపత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, నీలం శ్రీనివాస్ గౌడ్, డీకొండ శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, అలసత్వంపై కలెక్టర్ కఠిన చర్యలు



ఆసిఫాబాద్ జిల్లా, ఆసిఫాబాద్, వాయిస్ టుడే : అవినీతి, అలసత్వంపై కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కఠినంగా స్పందించారు. జిల్లాలో ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నారు. అవినీతికి పాల్పడినందుకు డిప్యూటీ తహసీల్దార్‌ను సస్పెండ్ చేయగా, విధుల్లో అలసత్వం వహించిన జిల్లా పౌరసరఫరాల అధికారికి నోటీసులు జారీ చేశారు.

**సన్నబియ్యం పంపిణీకి గైర్హాజరు – అధికారికి షోకాజ్ నోటీస్**

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అయితే, జిల్లాలోని పౌరసరఫరాల శాఖ అధికారి బాబా వినోద్ కుమార్ మంగళవారం, బుధవారం విధులకు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రతి శుక్రవారం విధులకు హాజరు కావడం లేదని, సోమవారాల్లో నిర్వహించే గ్రీవెన్స్ సెల్స్ సమావేశాలకు కూడా గైర్హాజరవుతున్నారని నోటీసులో పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి గైర్హాజరు కావడంతో పాటు ఉన్నతాధికారుల ఫోన్ కాల్స్‌కూ స్పందించలేదని, రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

**కౌటాల డిప్యూటీ తహసీల్దార్ సస్పెన్షన్.....**

భూముల రిజిస్ట్రేషన్ విషయంలో అవకతవకలు జరిగినట్లు తేలడంతో కౌటాల డిప్యూటీ తహసీల్దార్ ఎండీ. మస్కూర్ అలీపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సర్వే నెం. 65/193/3 బాలాజీ అనుకోడ గ్రామంలో ఉన్న ఒక ఎకరం భూమి విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ అసైన్డ్ భూముల (బదిలీల నిషేధం) చట్టం, 1977, తెలంగాణ భూమిపై హక్కులు, పట్టేదార్ పాస్ బుక్స్ చట్టం, 2020 ప్రకారం భూమి వారసత్వ నియమాలను ఉల్లంఘించినట్లు నివేదికలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో మస్కూర్ అలీని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.

## ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

**ప్రభుత్వాల హామీలతో ఆనంద పడడం తప్ప నేటికీ జరిగిందేమీ లేదు**

**ఉద్యమంలోనూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టులదే ప్రధాన పాత్ర**

**ప్రజా ప్రభుత్వం దృష్టి సారించాలి**

**మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు కటుకూరు సాంబశివరావు**



వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2) మంగపేట : ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు జర్నలిస్టు సంక్షేమంపై దృష్టి సారిస్తామని ఎన్నికల సమయంలో హామీలే తప్ప నేటికీ నెరవేరిందేమి లేదని మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్టుల సంగం అధ్యక్షుడు కటుకూరు సాంబశివరావు అన్నారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిందని ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో జర్నలిస్టులున్నారని ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చి ఆదుకోవాలన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలోను ఉద్యమం ఉప్పెనలా మారడానికి జర్నలిస్టులదే ప్రధాన పాత్ర అని గుర్తుచేశారు.ఎన్నో సంవత్సరాలుగా అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలు చేయడంతో విని ఆనందపడటం తప్ప నేటికీ ఒరిగిందేమీ లేదన్నారు.గతంలో ప్రతిపక్ష శాసనసభ్యురాలుగా ధనసరి అనసూయ (సీతక్క) ఉన్నప్పుడు స్థానిక జర్నలిస్టులకు అండగా నిలిచి కేటాయించాల్సిన భూమిని సైతం పరిశీలించడం జరిగిందని కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడడంతో మరింత జాప్యం నేటికీ కొనసాగుతుందన్నారు.మంత్రి సీతక్కకు ఈ విషయం పై పూర్తి అవగాహన ఉన్నందున మరికొంత దృష్టిసారించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పెద్దన్న పాత్ర పోషించే జర్నలిస్ట్ లను హక్కునచేర్చుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.ముఖ్యమంత్రి తరువాత మంత్రిమండలిలో అంత ప్రాధాన్యత గల నాయకురాలిగా ఈ ప్రాంత శాసనసభ్యురాలే కావటంతో మొదటగా ములుగుజిల్లాలో ఉన్న జర్నలిస్టు ఇక తమ సమస్యలు పరిస్కారమయ్యాయని ఆనందపడ్డారని నేటికీ ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. జర్నలిస్టులవి గొంతెమ్మ కోరికలేమి కాదని రాష్ట్రంలో కొందరు నాయకులు తమ నియోజకవర్గాలలో ఇదివరకే పరిష్కార మార్గాలు చూపారన్నారు ప్రభుత్వం దృష్టి సారించి అర్హత కలిగిన జర్నలిస్టుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా పుస్తక ఆవిష్కరణ పంపిణీ



చేవెళ్ల... ఏప్రిల్ 2(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుస్తకావిష్కరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కీర్తిశేషులు బీసీ నాయకులు జర్నలిస్టు మందుల నరసింహస్వామి కుమారుడైన శ్రీ నిశాంత్ ఈ పుస్తకాన్ని రచించడం జరిగింది . ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహావీరుడు అని పేర్కొన్నారు. మొగల్ కుదుబ్షా చక్రవర్తులు అణగారిన ప్రజలను పీడిస్తూ మాన ప్రాణ లను కబళిస్తుంటే పాపన్న గౌడ్ వారిని కాపాడడం కోసమే జీవితం అంతా పోరాటం చేశాడని కొనియాడారు. గీతా కార్మికులకు కీర్తిని అందించి గోల్కొండకు రాజైన పాపన్న చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. శంకర్ పల్లి చౌరస్తాలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం పెట్టాలని జిల్లా గౌడ సంఘానికి శంకర్ పల్లి మండల సంఘానికి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. జిల్లా గీతా కార్మిక అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీశైలం గౌడ్ రామకృష్ణ గౌడ్ రామకృష్ణ గౌడ్లు మాట్లాడుతూ పాపన్న గౌడ్ పుస్తకాన్ని రాసిన నరసింహస్వామి తనయుడు శ్రీ నిశాంత్ పేరు చిరకాల ఉంటుందని అభినందించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ సభ్యులను నరేష్ కుమార్ ను ఎంతో ప్రశంసించారు. సామాజిక కార్యకర్త శృతి మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవిత చరిత్రలలోని సాహసాలను కొనియాడారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ మరకత శివలింగ భక్తులు ఆలయ పున నిర్మాణ స్వీకారకులు గా కోటి దీపోత్సవం లో రాష్ట్ర స్థాయి అవార్డు పొందడమే గాక తెలంగాణ ప్రభుత్వం నుండి కూడా ఉత్తమ పురస్కార ప్రతిభా అవార్డును పొందిన సమాజ సేవకుడని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ జయరాం రెడ్డి,జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి, కోశాధికారి నరసింహ గౌడ్, సభ్యులు ఏం నాగమణి, మహేందర్ రెడ్డి, కరాటే రవి,పర్వేద , కండక్టర్ రాజు ,మాణిక్యం, మండల గౌడ సంఘం ముఖ్య నాయకులు సత్యనారాయణ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సట్ట గళ్ళ రాములు గౌడ్, శివశక్తి ప్రెసిడెంట్ సాయి కుమార్, పర్వేద గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , టీచర్ సామాజిక కార్యకర్త ప్రేమ్ కుమార్ గౌడ్, ముకుందం గౌడ్, పాండు గౌడు, రాంపాల్ , జి నారాయణ గౌడ్, ఆదిత్య, చరణ్ , విద్యార్థులు, పాల్గొన్నారు.



## శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం

మిర్యాలగూడ ఏప్రిల్ 2 ( వాయిస్ టుడే ): ఈ నెల 4 వ తారీఖున మిర్యాలగూడ లోని శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి 4 వ వార్షికోత్సవం సందర్బంగా ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ ప్రభు చైతన్య కంటి వైద్య సహాయక నిపుణులు వికాస్ కుమార్ లు తెలిపారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఇట్టి ఉచిత వైద్య శిభిరం లో అత్యాధునిక టెక్నాలజీ కలిగిన కంప్యూటర్ చే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు. ఇట్టి శిభిరాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలతో పాటు చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి ఆవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని వారు తెలిపారు.

## పదవి విరమణ పొంది దేశసరిహద్దు నుండి స్వగ్రామానికి వస్తున్న సైనికుడికి ఘన స్వాగతం



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: దేశ రక్షణలో సైనికుడిగా చేరి సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేసి రిటైర్డ్ అయి దేశ సరిహద్దు నుండి స్వగ్రామం ఎల్లారెడ్డి పేట మండలం నారాయణ పూర్ గ్రామానికి విచ్చేసిన సైనికుడు పంతంగి రవి కుమార్ కు ఎల్లారెడ్డి పేట, నారాయణ పూర్ గ్రామానికి చెందిన బంధు మిత్రులు, యువకులు, వివిధ పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎల్లారెడ్డి పేట నుండి నారాయణ పూర్ వరకు బైక్ ర్యాలీ తో అపూర్వ స్వాగతం పలికిన బంధు మిత్రులు, వివిధ పార్టీల నాయకులు. ఓపెన్ టాప్ జీప్ పై జాతీయ జెండాతో ప్రజలకు అభివాదం తెలుపుతూ స్వగ్రామానికి చేరుకున్న జవాన్ పంతంగి రవి కుమార్. అనేక ఏళ్ల పాటు దేశ సేవ కు సైనికుడిగా పనిచేసి పదవి విరమణతో గర్వంగా గ్రామానికి పంతంగి రవి కుమార్ కు పలువురు పూల మాలలతో, గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీప్ పై జవాన్ రవి కుమార్ సతీ మణి, పిల్లలతోఎల్లారెడ్డి పేట నుండి నారాయణ పూర్ వరకు బైక్ ర్యాలీ తో దేశభక్తి గీతాలతో డీజే సౌండ్స్, బాణాసంచాలు కలుస్తూ అనేకమంది ముందు నడుస్తుండగా దేశానికి సిపాయిగా సేవచేసి వచ్చిన రవి కుమార్ స్వగ్రామానికి తరలి వెళ్ళాడు. ఆయనకు సగౌరవంగా అరుదయిన రీతిలో పలువురు జరిపిన స్వాగతం పలువురు యువకుల్లో దేశభక్తి నీ నింపింది. సైనికుడి పట్ల గౌరవం చూపి అనేక మంది తమ దేశ భక్తిని చాటు కొన్నారు.



## రోడ్డు ప్రమాదలు నివారణకు చర్యలు

### వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు

వేములపల్లి ఏప్రిల్ 2 (వాయిస్ టుడే): రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం బుగ్గ బావి గూడెం, శెట్టిపాలెం,వేములపల్లిలో రోడ్డు భద్రత కమిటీతో బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు. బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు ప్రజలు ప్రమాదాలను బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పుట్టల అనిల్ తంగేళ్ల సరితా రెడ్డి లు ఉన్నారు.

## జిల్లా విద్యాధికారి ఘన సన్మానం




రాయికల్( వాయిస్ టుడే): జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లు ఘనంగా శాలువా తో సన్మానించి స్వీట్ తినిపించారు. జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వికరించిన నుండి జిల్లా విద్యాశాఖను అన్ని రంగాల్లో ముందుండేందుకు అవిరళ కృషి చేస్తుండడంతో, అలాగే పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించిన సందర్బంగా డి. ఈ. వో ను ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వివాహిత మహిళా పై గ్యాంగ్ రేప్ నిందితుల అరెస్టు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 2 : (జడ్చర్ల) ఉర్కొండ మండల పరిధిలోని ఉర్కొండ పేటలో వివాహితపై అత్యాచారం చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ప్రొడ్యూస్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఈ విషయమై బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పి కార్యాలయ ఆవరణలో విలేకరుల సమవేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి తెలిపిన వివరాల ప్రకారం. ఉర్కొండ పేట గ్రామానికి చెందిన మర్పాకుల ఆంజనేయులు(25), ఎండి సాదిక్ బాబా(28), వాగుల్దాస్ మణి(21), కార్తీక్(20), మట్ట మహేష్ గౌడ్(28), హరీష్ గౌడ్(23), మట్ట ఆంజనేయులు(24) ఏడుగురు సభ్యుల ముఠా వీరు. ఉర్కొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులపై నిఘా ఉంచేవారు. అదే నేపథ్యంలో శనివారం ఓ వివాహిత(27) తన పిల్లలతో ఆలయానికి చేరుకున్నారు. నిందితులలో ఒకడు అదే దేవాలయంలో కాంట్రాక్టు విధులు నిర్వర్తిస్తూ.వీరిని గమనించి తన అనుచర గణానికి తెలిపాడు. అనంతరం వివాహిత కాలకృత్యాలు తీర్చుకోడానికి తన బంధువుతో ఆలయానికి 150 మీటర్ల దూరానికి వెళ్లారు. అప్పటికే వారిని నలుగురు నిందితులు వెంబడించారు. మిగితా ముగ్గురు సెల్ ఫోన్ ద్వార సమాచారం ఇవ్వడంతో. వారు ఘటన స్థలానికి చేరుకొని వివాహిత బంధువుపై దాడి చేసి.. ఆమెను ఏడుగురు కలిసి సాముహిక హత్యాచారం చేశారు. అనంతరం అత్యాచారానికి గురైన వివాహిత దాహమేస్తుందని నీళ్ళు అడగగా.. ఆమె ముఖంపై మూత్రం పోశారని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం వారి వద్ద ఉన్న బంగారు వస్తువులు, 6 వేల రూపాయలు తీసుకున్నరన్నారు. ఈ విషయం బయటకి చెప్తే మమ్మల్ని హత్య చేస్తామని వారిని బెదిరించారని ఎస్పీ అన్నారు. వారు బయటపడి దిక్కుతోచని పరిస్థితులలో సోమవారం ఉర్కొండ మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ కేసు డిఎస్పి వెంకటేశ్వర్లు, ఎస్ఐలు కృష్ణ దేవ,కురుమూర్తి, సిఐ లు నాగార్జున,విష్ణు వర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించరన్నారు. సిసి ఫుటేజ్ ఆధారంగా మొదటగా ఆలయంలో పనిచేస్తున్న నిందితుడిపై దర్యాప్తు కొనసాగించగా. కొన్ని అంశాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. వివాహితపై గ్యాంగ్ రేప్ చేసిన ఏడుగురిపై క్రైమ్ 34/2025, 70(గ్యాంగ్ రేప్), 351 (3 క్రిమినల్ ఇంటిమిడేషన్), 310( 2 డకోటి ) సెక్షన్ ల క్రింద నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. కేసు చేదించి తగిన ఆధారాలతో నిందితులను పట్టుకున్న కల్వకుర్తి డివిజన్ పోలీసులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి పి. వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున, ఎస్ఐ లు మాధవ రెడ్డి, కృష్ణ దేవా, కురుమూర్తి, తదుపరి పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హస్తిన పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 2: హస్తినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలంగాణ తేజం గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించి తమ సమాజ స్థాపనకు ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కార్యాలయం సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, క్షత్రియుడే కత్తి పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడని. సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడని ఆయన అన్నారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపమైన కాలంలో సింహాసనాన్ని అదీ ష్ఠించిన బహుజన చక్రవర్తి నవాబుల సుబేదారిగా మారిన అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని అన్నారు. 17వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నాటిన విప్లవకారుడు, బలహీన వర్గ కుటుంబంలో పుట్టి రాచరిక పునాదులను కదిలించిన ధీరధాతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని, తెలంగాణ పౌరుషాన్ని పోత పోసుకున్న సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా కిలాసపూర్ లో జన్మించాడని తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వస్వమై పాపన్న పెంచి, రాచరిక వ్యవస్థ నీడలో జమీందారులు, జాగిర్దారులు, భూస్వామ్య దొరలు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూసి, అతని కులవృత్తిని వదిలిపెట్టి, ప్రజల కోసం మొత్తం బహుజన కులాలను ఏకం చేసి గేరిల్లా సైన్యాన్ని తయారుచేసి, అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడిలపై దాడి చేసి ఆ సంపదను బహుజన పేదలకు పంచి ఇచ్చాడని, అలాగే గదిలో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి, చిన్నచిన్న సంస్థానాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడని, స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని, కులవృత్తులను ప్రోత్సహించి వేలాది ఎకరాల్లో తాటి, ఈత, జిలుగు చెట్లను నాటించాడని, దక్కన్ సామ్రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి, గోల్కొండ కోటపై బహుజన స్వాతంత్ర బహుట ఎగరవేసిన సర్దార్ పాపన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిరా కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలి

### దేవాదాయ కమిషనర్ శ్రీధర్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 2 : శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరపున జరుగుతున్న ఏర్పాట్లపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్ళు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75% ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు,05 అంబులెన్సులు,30 మంది ఫీల్డ్ స్టాఫ్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానపరచిన బిజేపి: ఎమ్మెల్యే నాయిని

**ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారు**

**స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారు**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర**



కాజీపేట, వాయిస్ టుడే: పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజేపి పార్టీ యేనని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయవలసిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని తెలిపారు. రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47, 62, 63 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కాజీపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి మరియు దేశవ్యాప్తంగా గ్రామాలు మరియు పట్టణాలను ఐక్యత మరియు సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

ప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తుందని, అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతుందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కుంటుందని, గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా సాధిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని, దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కొల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతూ మరియు రాజ్యాంగం లౌకికవాదం పై బిజేపి దాడి చేస్తుందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, మొహమ్మద్ అబూబాకర్, గుంటి కుమారస్వామి, వీరగంటి రవీందర్, జై భీం, జై బాపు మరియు జై సంవిధాన్ ఇంచార్జ్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, తమ్మిడి మానస, నాగపురి లలిత, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, గుంటి స్వప్న, పోగుల శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, దొంగల కుమారస్వామి, చీకటి ఆనంద్, బుర్ర బాబు రావు, రాం ప్రసాద్ పాల్గొన్నారు.




## మెరిసిన ఆణిముత్యాలు యువకులకు అగ్నివీర్ కొలువులు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 3 నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలం గొల్లమడ గ్రామంలో ఇటీవల విడుదలైన ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ లో కొలువులు సాధించిన లంబడి (ఎలిశెట్టి ) గంగాధర్ –లక్ష్మి దంపతుల కుమారుడు నందకిశోర్ మరియు తోట నడ్పి లస్మన్న – ముత్తవ్వ ల కుమారుడు లక్ష్మణ్ లు ఇండియన్ ఆర్మీ లో కొలువు సాధించారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఒకే సారి ఆర్మీ లో సెలక్ట్ కావడం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పలువురు యువకులు నాయకులు అభినందించారు ఇందులో భాగంగా వేద వ్యాస జ్ఞాన పాఠశాల తరుపున చిరు సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బైరి మహేష్, సెక్రటరీ అంచెట్టి మహేష్, ప్రిన్సిపాల్ ఓలికిరి సుధాకర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కొట్టె రాజేశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## పూర్తయిన పదో తరగతి పరీక్షల

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 2 : నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలంలో మార్చి 21న ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు నేటితో ముగిశాయి నర్సాపూర్ జి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు రాసినట్టు చీఫ్ సూపర్డెంట్ సదానంద తెలిపారు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఆధ్వర్యంలో పరీక్ష ఫలితాలు ఏ విధంగా వస్తాయో అని వేచి చూడాలి అని అన్నారు పరీక్షలు ముగియడంతో తదుపరి కార్యాచరణలో భాగంగా తల్లిదండ్రులు వారి భవిష్యత్ కార్యాచరణ పై దృష్టి సారించాలని పలువురు అధ్యాపకులు కోరారు పరీక్షలు ముగియడంతో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి.



## విహారం.. తెచ్చిన విషాదం నీటిలో మునిగి తండ్రి, ఇద్దరు కుమారుల మృతి

గూడూరు, రాజోలి: రంజాన్ పర్వదినంతోపాటు కూతురు పదో తరగతి పరీక్షలు పూర్తయిన సందర్భంగా కుటుంబ సభ్యులతో విహారానికి వెళ్లిన ఆ కుటుంబంలో విషాదం నిండుకుంది. సంజామలకు చెందిన షేక్ సులేమాన్, నస్రీన్ దంపతులు కర్నూలు నగరంలోని లక్ష్మీనగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. రాజ్‌విహార్ కూడలిలో ఫుట్‌పాత్‌పై దుస్తులు విక్రయిస్తూ జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. రెండు రోజుల కిందట రంజాన్ పండగ జరుపుకొన్నారు. మరుసటి రోజు కుటుంబ సమేతంగా బయటకు వెళ్లి విందు ఆరగించడం కొంత మంది ముస్లింల ఆనవాయితీ. దీంతోపాటు కూతురుకు మంగళవారం పదో తరగతి పరీక్షలు పూర్తి కావడంతో బుధవారం కుటుంబ సమేతంగా గూడూరు మండలంలోని సుంకేసుల జలాశయం దగ్గరకు వెళ్లారు. వీరితోపాటు మరో 20 మంది వరకు మిత్రుల కుటుంబీకులు వెళ్లారు. మధ్యాహ్నం వరకు సంతోషంగా గడిపినవారు నీటిలో సేద తీరేందుకు జలాశయం నీటిలోకి దిగారు. ముందుగా సులేమాన్ (47), తర్వాత కుమారులు ఫర్హాన్ (11), ఫైజాన్ (9) నీటిలోకి దిగారు. కుమారులు ప్రమాదవశాత్తు నీటిలో మునగడంతో వారిని కాపాడే ప్రయత్నంలో ముగ్గురు నీటిలో మునిగి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కేంద్ర మంత్రిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు**

**మౌలిక సదుపాయాలు, విమానాల కార్యాచరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ మరియు ఎయిర్‌క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభ్యర్థించారు. ఢిల్లీలో కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ మరియు ఎయిర్‌క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కొరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు తెలంగాణ సర్కార్ 205 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన మౌలిక సదుపాయాలను మరియు పెద్ద విమానాల కార్యాచరణను త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ అభ్యర్థించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు, రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన, భూ సేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

## సన్న బియ్యానికి స్పందన బాగు

**రెండు రోజుల్లోనే 26 శాతం పంపిణీ పూర్తి**

**రాజంపేటలో బియ్యం నాణ్యత పరిశీలిస్తున్న డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు**

కామారెడ్డి కలెక్టరేట్: సర్కారు సన్నబియ్యానికి లబ్ధిదారుల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలుసుకున్న లబ్ధిదారులు వెంటనే తీసుకునేందుకు రేషన్ దుకాణాల ఎదుట నిరీక్షిస్తున్నారు. ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు సాధారణంగా బియ్యం పంపిణీ చేస్తారు. అవసరమైతే మరో మూడు రోజులు పొడిగిస్తారు. ప్రతి నెలా 85 నుంచి 88 శాతం మంది లబ్ధిదారులు మాత్రమే బియ్యం తీసుకుంటారు. సాధారణంగా 6, 7వ తేదీ వరకు జిల్లాలో 25 శాతం మంది మాత్రమే బియ్యం తీసుకుంటారు. కానీ ఈ నెల తొలి రెండు రోజుల్లోనే 26 శాతం మంది లబ్ధిదారులు బియ్యం తీసుకోవడం గమనార్హం.నాణ్యత, తూకం పరిశీలన : రేషన్ దుకాణాలకు వెళ్లిన లబ్ధిదారులు సన్నబియ్యం పంపిణీ చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. సమయం అయిపోయిందంటే ఒప్పుకోవడం లేదు. కచ్చితంగా అందరికీ బియ్యం పంపిణీ చేయాలని పట్టుబడుతున్నారు. ఒక్కో రేషన్ దుకాణంలో నాలుగు రోజుల్లో పంపిణీ చేయాల్సింది ఒక్క రోజులోనే ఇచ్చేశారు. దీంతో డీలర్లపై ఒక్కసారిగా పనిభారం పెరిగిపోయింది. ఏప్రిల్ 1వ తేదీన ప్రభుత్వ సెలవు ఉండడంతో 40 శాతం మంది డీలర్లు బియ్యం పంపిణీ ప్రారంభించలేదు. అన్ని దుకాణాల్లో 1వ తేదీనే పంపిణీ ప్రారంభమై ఉంటే 30–35 శాతం మంది తీసుకునేవారు. బియ్యం నాణ్యత సరిగా లేకుంటే ఉపేక్షించేది లేదని పౌరసరఫరాలశాఖ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు పౌరసరఫరాల శాఖ అధికారులు, ఉప తహసీల్దార్ల బృందాలు రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం నాణ్యత, తూకాలను పరిశీలిస్తున్నాయి. లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. బియ్యం నాణ్యత, తూకాల్లో తేడా వస్తే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## అధికారులంతా క్షేత్రస్థాయిలో పని చేయాలి

**ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి :**

**పనుల విషయంలో జాప్యం వహిస్తే సహించేది లేదు : ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే**



ఉట్నూర్,ఇంద్రవెల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండల తహసీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ శాఖ,విద్యుత్ శాఖ,మిషన్ భగీరథ, పంచాయతీకార్యదర్శులు,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో త్రాగునీటి, విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,నూతన రేషన్ కార్డులు,రోడ్లు పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలని,దళారుల హస్తం పకడ్బందిగా చర్యలు చేపట్టాలని అన్నారు.పలు చోట్ల ఇంటిపై విద్యుత్ తీగలు ఉన్నాయని,వాటిని తొలిగించి మరో చోటికి మార్చాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సుందరంగా తీర్చదిద్దడానికి అభివృద్ధి పనులను చేపడుతోందని, పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,జాప్యం వహిస్తే సహించేది లేదనీ హెచ్చరించారు.ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో మంచి నీటిని అందించాలని సూచించారు.అన్ని గ్రామాల్లోని నీటిని సేకరించి తన వద్ద ఇవ్వాలని ఆ నీటిని పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలుగుతూ.విద్యుత్ ను పొదుపుగా వాడాలని అన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల తహసిల్దార్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, మిషన్ భగీరథ డిఈ, ఏఈ,విద్యుత్ శాఖ డిఈ,ఏఈ, జేఈ, పంచాయతీకార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.